www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 8 మే 2025
సంపుటి :06 సంచిక : 338 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము..

- బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ....

**ఆదిలాబాద్ వెలుతురు మే 07:** ఆపరేషన్ సింధూర్ ను ఎగతాళి చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ 2 లో..

# భారత్ ఆపరేషన్ సిందూర్

## పాక్ గడ్డపై బాంబుల వర్షం

ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు

కనీసం వందకు పైగానే ఉగ్రవాదుల హతం

వివరాలు వెల్లడించిన ఆర్మీ అధికారులు




## చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు
## వ్యోమికా సింగ్... సోఫియా ఖురేషి

## ఉగ్రవాదానికి సమాధానంగా ఆపరేషన్ సింధూర్ ను చేపట్టిన భారత సైన్యానికి సెల్యూట్

- బి.జె.ఎల్.పి నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి



2 లో..










**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):** భారత ఉద్ద విమానాలు మరోమారు గర్జించాయి. పాక్ భూభాగంలోని ఉగ్రమూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. అర్ధరాత్రి వేళ మన విమానాలు దాయాది ఆక్రమణలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ సహా పాక్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలను వైమానికదధలం ధ్వంసం చేసింది. కేవలం అరగంటలోనే ఈ తొమ్మిది స్థావరాలు భస్మీపటలం అయ్యాయి. ఈ విశేషాలను కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రత్యేకంగా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు- తెలిపారు. ఈసందర్భంగా కోట్లీలోని గుల్బూర్ టెర్రర్ క్యాంప్‌పై ఎలా దాడి చేశామనేది సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. ఇక్కడే గతంలో 'పూంచ్' దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు శిక్షణ తీసుకున్నారంటూ పేర్కొన్నారు. అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. పహల్గాం 2 లో..

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ లో సంబరాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## భారత్ ఆపరేషన్ సింధూర్

మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని పేర్కొన్నారు. భావల్పూర్ టెర్రర్ క్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కి.మీ. దూరంలోనే ఉంటుంది. లష్కరే తోయిబాకు చెందినదిగా గుర్తించాం. రాజౌరి – పూంచ్ ప్రాంతాల్లో ఇందులోని ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇక్కడే 2023, 2024లో పూంచ్ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాదులు శిక్షణ పొందినట్లు మాకు సమాచారం ఉందని సోఫియా తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నట్లు– పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై భారత్ సైన్యం విరుచుకుపడింది. భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయినట్లు– తెలుస్తోంది. అంతేకాకుండా పలువురు తీవ్రంగా కూడా గాయపడ్డారని సమాచారం. అయితే, భారత్ ప్రతికారంపై దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం జరిగిందంటూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.

## చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు వ్యోమికా సింగ్... సోఫియా ఖురేషి

జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ మెరుపు దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించగా.. దాదాపు 100 మంది వరకు ఉగ్రవాదులు హతమైనట్లు– తెలుస్తోంది. భారత్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం ఉదయం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వివరాలు వెల్లడించారు. మిస్రీతో పాటు ఇద్దరు మహిళా అధికారులు కూడా ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భారత చరిత్రలోనే తొలిసారిగా ఇద్దరు మహిళా అధికారులు సైనిక్ ఆపరేషన్‌పై అధికారిక విలేకరుల సమావేశానికి నాయకత్వం వహించారు. ఇప్పుడు వీరిద్దరి గురించే యావత్ భారత్ చర్చించుకుంటోంది. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ క్లిష్టమైన ఆపరేషన్ గురించి చెప్పుకొచ్చారు. ఈ ఇద్దరు మహిళా అధికారులు ఎవరన్నది ఆసక్తి కలిగిస్తోంది. పైలెట్ కావాలన్నది వ్యోమికా సింగ్ కల. అందుకోసం ఎంతో కష్టపడ్డారు కూడా. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వ్యోమికా.. తన కలను తీర్చుకునే దిశగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే 2004లో ఐఏఎఫ్‌లో చేరారు. 2017లో వింగ్ కమాండ్ హోదా పొందారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో కూడా చేతక్, చీతా హెలికాప్టర్లను వ్యోమికా సింగ్ నడిపి రికార్డు సృష్టించారు. వైమానికి రంగంలో ఎంతో పేరు పొందారు. హై–రిస్క్ ఫ్లయింగ్ ఆపరేషన్లలో వ్యోమికా సింగ్ సేవలందించారు. సోఫియా ఖురేషీ స్వస్థలం గుజరాత్. 1990లో సోఫియా సైన్యంలో చేశారు. కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి.. 2016లో పుణెలో జరిగిన ఎక్సర్‌సైజ్ 18 పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఇందులో 18 దేశాలు పాల్గొనగా.. కేవలం భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించారు. ఆమెకు పీస్ కీపర్‌గా ఎంతో అనుభవం ఉంది. 2006 కాంగోలో పీస్ మిషన్‌కు ఆమె అందించిన సహకారం ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణం. మూడు దశాబ్దాలకు పైగా భారత సైన్యానికి సేవలందించారు. ఆమె రాజీలేని వైఖరి, నిర్భయ ప్రయత్నాలతో ఎన్నో ప్రశంసలను అందుకున్నారు. అలాగే దేశ యువతను భారత సైన్యంలో చేరాలని కూడా సోఫియా ఖురేషి పిలుపునిచ్చారు.

## ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము..

ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఈ మేరకు బుధవారం రోజున ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే, దానిని తప్పుబట్టేవిధంగా ప్రొఫెసర్ సుజాత వ్యవహరించడం దుర్మార్గం. ఇది ముమ్మాటికి దేశద్రోహమే. ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యాన్ని అభినందిస్తూ కులమతాలకు అతీతంగా భారతీయులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తుంటే, అర్బన్ నక్సలైట్లు జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి కామెంట్లు పెడుతున్నారు. రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాలి. అంతేకాదు, తక్షణమే ఆమెను సస్పెండ్ చేసి, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి. లేకుంటే, భారత సైనిక శౌర్యపరాక్రమాలను కించపరిచేందుకు అర్బన్ నక్సలైట్లకు అనుమతిచ్చినట్టే అవుతుంది. టెర్రరిస్టులు మారణాయుధాలతో మనపై దాడి చేస్తుంటే, ఇలాంటి అర్బన్ నక్సలైట్లు ఆయుధాలు వాడకుండానే అంతకన్నా ఎక్కువే దేశంపై, దేశ సమగ్రతపై దాడి చేస్తున్నారు. దేశద్రోహ చర్యలకు పాల్పడే అర్బన్ నక్సలైట్లను కాంగ్రెస్ పార్టీ దూరం పెట్టాలి. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ పార్టీని దూరం పెడుతారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వార్త విని పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. టెర్రరిస్టులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు ఇలాంటి ఆపరేషన్ లు మరిన్ని చేపట్టాలని వారు కోరుకుంటున్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసే దిశగా భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు ప్రజలు అండగా నిలవాల్సిన సమయంలో, సైనికుల మనోస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం ఎంత మాత్రం క్షమార్హం కాదు. ఇలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్తారు.

## ఉగ్రవాదానికి సమాధానంగా ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టిన భారత సైన్యానికి సెల్యూట్

**హైదరాబాద్ వెలుతురు మే 07:**

భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం అభినందనీయం. పాకిస్తానులోని మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది శిబిరాల్లో దాక్కున్న టెర్రరిస్టులను పెద్దసంఖ్యలో ఆపరేషన్ సింధూర్ ద్వారా హతమార్చిన భారత సైన్యానికి అభినందనలు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం పట్ల దశప్రజలంతా గర్వపడుతున్నారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసేలా చర్యలు తీసుకోవాలంటూ సైన్యానికి ఆదేశిచాడం ద్వారా భారత ప్రధాని మోదీ గారు తీసుకున్న సాహసోపేత నిర్ణయం ప్రపంచానికే దిక్సూచిగా నిలువనుంది. భారతీయులకు హాని తలపెట్టాలని చూసే దుష్ట శక్తులను మోదీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని, వాటి అంతు చూస్తుందని ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రధాని మోదీ గారు మరోసారి నిరూపించారు. ఆత్మగౌరవ భారత్ ను, దుర్భేధ్య భారత్ ను తన సమర్ధ నాయకత్వం ద్వారా ఆవిష్కరిస్తున్న ప్రధాని మోదీ గారికి, భారత సైన్యానికి మనస్ఫూర్తిగా అభినందనలు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు దిగిన భారత సైన్యానికి, ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి అండగా దేశప్రజలంతా నిలబడాల్సిన సమయమిది. జయహో భారత్ ... జై హింద్ ... భారత్ మాతాకీ జై .. జై మోదీ... జై జై మోదీ...

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడలో సంబరాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ వెలుతురు మే 07:**

హర్షం వ్యక్తం చేస్తూ సంబరాల్లో పాల్గొన్న మంత్రి, భారత్ మాత కి జై అంటూ నినాదాలు చేస్తూ సంబరాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మహ్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడి కి నిరసనగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం చేపట్టింది భారత ప్రభుత్వం ఉగ్రవాద స్థావరాల పై చేసిన దాడి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పై గట్టి చప్పట్ల తో అభినందనలు తెలుపుతున్న రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్న కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో పాటు అన్ని పార్టీల నాయకులు ఈ చర్యను సమర్థిస్తున్నాయి హుస్నాబాద్ లో ప్రజలు కూడా సంబరాలు చేస్తున్నారు ప్రజలందరూ ఉగ్రవాదుల చర్యలకు బుద్ధి చెప్పే విధంగా సైనిక చర్యలు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు దేశ సమగ్రతకు పాటుపడుతున్న సైనిక చర్యలకు మద్దతు ఇస్తున్నాం వారికి మానసిక దైర్యం ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాలు చేపట్టాం. సైనికులకు శుభాకాంక్షలు అభినందనలు..

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం



- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసతయ ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,మే7( వెలుతురు):**

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు– ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు– సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు– భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ– సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆపరేషన్ సిందూర్ సరైన పేరు

- ఉగ్రమూకలపై దాడితో అమరుల ఆత్మశాంతి
- దాడిలో మరణించిన వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ




**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**

పాక్ ఉగ్రమూకపై భారత ప్రభుత్వం చేపట్టిన మిలిటరీ యాక్షన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సరైన పేరని.. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ అభిప్రాయపడ్డారు. ఆమె ఓ ఆంగ్ల మీడియా సంస్థతో మాట్లాడుతూ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొందని.. భవిష్యత్తులోనూ కొనసాగించి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని కోరారు. ఉగ్రవాదాన్ని అంతం చేసి దేశానికి శాంతి తీసుకురావాలన్న లక్ష్యంతోనే నా భర్త రక్షణ దళాల్లో చేరారు. ఇప్పుడు ఆయన లేకపోయినా.. ఆ స్ఫూర్తి మాత్రం ఉంది. అమాయకుల ప్రాణాలు తీసి.. వారి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసిన వారికి పడినశిక్ష చూసి ఆయన ఆత్మ శాంతించి ఉంటుంది. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలి. నాలాంటి పరిస్థితి మరే కుటుంబానికి రాకూడదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరు సరిగ్గా సరిపోయింది. నాకు ఇటీ–వలే పెళ్లయ్యింది. నా జీవితాన్నివారు లాగేసుకొన్నారు. ఒక్క క్షణంలో నా జీవితం తల్లకిందులైంది. నాతోపాటు–చాలా మంది జీవితాలు దెబ్బతిన్నాయి. పురుషులు కూడా తండ్రిని, సోదరుడిని కోల్పోయారని మరోమారు దుఃఖించారు. నేను ఎంత బాధను అనుభవిస్తున్నానో చెప్పలేను. కానీ, ఈ చర్యతో కొంత ఊరట వచ్చింది. ఉగ్రవాదం అంతానికి ఇదే ఆరంభం. పహల్గాం ఉగ్రదాడిలో మృతులకు అమరవీరుల హోదా ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ పై హిమాన్షీ తండ్రి సునీల్ స్వామి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులు బాధితులను వెళ్లి మోదీకి చెప్పమన్నారు. ఇప్పుడు మోదీజీ చెప్పారు. ప్రభుత్వం ఉగ్రవాదులకు తగిన జవాబు ఇస్తుందని నేను నా కుమార్తెకు చెప్పాను. పాక్‌పై దాడులను తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.


## లంకాదహనంలాగా సైన్యం దాడులు

- ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**

ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టు–బెట్టినట్లు– పేర్కొన్నారు. శత్రువకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత్ లక్ష్యం పాకిస్తాన్ కాదని.. ఉగ్రవాదులేనన్నారు.




## భారత్‌తో ఉద్రిక్తతలు తగ్గాలన్నదే మా లక్ష్యం

- రెచ్చగొడితే ధీటుగా బదులిస్తాం - పాక్ రక్షణ మంత్రి

**ఇస్లామాబాద్,మే7( వెలుతురు):**

భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే, ఆ దిశగా చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవాజా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాకిస్థాన్ విద్వేషాన్ని ఉసిగొల్పదని, కానీ ఒకవేళ రెచ్చగొడితే మాత్రం బదులిస్తామని ఆయన అన్నారు. భారత్‌పై ఎటువంటి చర్యలు తీసుకోబమని గత రెండు వారాల నుంచి స్పష్టం చేస్తున్నామని , ఒకవేళ తమపై దాడి జరిగితే మాత్రం, ప్రతిస్పందిస్తామని ఆయన అన్నారు.



ఒకవేళ ఇండియా వెనుకడుగు వేయాలని భావిస్తే, ప్రస్తుత పరిస్థితిని శాంతింప చేసేందుకు పూర్తిగా ప్రయత్నిస్తామన్నారు. రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు నిర్వహించే అంశం గురించి ఆయన స్పందించలేదు.

## ఉగ్రదాడులకు బదులు ఇవ్వడం సరైనదే

- ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన జగన్

**అమరావతి,మే7( వెలుతురు):**

పాకిస్తాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు నిర్వహించడాన్ని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్వాగతించారు. పహల్గాం ఉగ్ర దాడి ఘటనకు భారత సైన్యం సరైన నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. భారత్‌లో రక్తపాతం సృష్టిస్తున్న ఉగ్రవాదుల, వారి శిబిరాలు, స్థావరాలపై చర్యలు అనివార్యం అని పేర్కొన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం అని టీ–÷–వట్ చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలపై దాడి అనివార్య చర్య. భారత్‌లో రక్తపాతం సృష్టిస్తున్న ఉగ్రవాదుల, వారి శిబిరాలు, స్థావరాలపై చర్యలు అనివార్యం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం. కశ్మీర్‌లోని పహల్గావ్‌లో ఉన్న బైసరన్ వ్యాలీకి పర్యాటకులుగా వెళ్లిన అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడి మానవత్వంపై జరిగిన దాడి. అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పందించాయి. ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్ దేశం అండగా నిలుస్తుంది. దేశ పౌరుల భద్రత ధ్యేయంగా రక్షణ బలగాలు తీసుకుంటు–న్న చర్యలకు దేశమంతా మద్దతుగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు చైర్మన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలి

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మే 07:**
గతంలో ఎన్నడూ లేని విధంగా యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు చైర్మన్ ను నియమిస్తున్నందున బీసీలకు అవకాశం కల్పించాలని సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గారికి వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో సర్పంచ్ నుంచి మంత్రుల వరకు కేవలం ఒకే కులానికి చెందినవారు ఉంటున్నారని బీసీలను ఓట్లు వేసే యంత్రాలు గానే ఉపయోగించుకుంటున్నారని కనీసం దేవస్థాన చైర్మన్ పదమైన బీసీలకు ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ చంద్రమోహన్ రాయ్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

- పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ



**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**
పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు– తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు– అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷–ళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. –టె–ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

# పాక్‌పై ఆపరేషన్ సింధూర్

- ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్



**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**
ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్–ఎ–మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు– మురిడ్కేలోని లష్కరే–ఎ–తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్ తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు– సమాచారం.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో
# మోడీ భేటీ

- ఆపరేషన్ సింధూర్‌పై వివరించిన ప్రధాని
- నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు



**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**
పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు– సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకి హాజరుకానున్నారు. మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాల–కై–నా తమ మద్దతు ఉంటు–ందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై కాంగ్రెస్ నేతలు ఈ భేటీ–లో చర్చించనున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష చేపట్టనున్నారు. ఈ భేటీ–కి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు– వార్తలొస్తున్నాయి. బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు– తెలుస్తోంది.

# యావత్ భారతావని ఆపరేషన్ సింధూర్ ను అభినందిస్తుంటే రాష్ట్రంలోని కొందరు అర్బన్ నక్సలైట్లు దేశద్రోహ భావజాలాన్ని బయటపెట్టుకుంటున్నారు

**ఆపరేషన్ సింధూర్ ను విద్యాకమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి ఎగతాళి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా:రాజాసింగ్**

**రాష్ట్రప్రభుత్వం వెంటనే ఆమెపై చర్య తీసుకోవాలి. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమె అభిప్రాయాన్ని సమర్థిస్తుందని భావించాల్సి వస్తుంది.:రాజాసింగ్**

**టెర్రరిస్టుల ఇంట్లో దూరి కాల్చి చంపుతున్న ఆపరేషన్ సింధూర్ ను ప్రతి భారతీయుడు గర్వంగా ఫీలవుతున్నాడు.:రాజాసింగ్**

**26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదు?: రాజాసింగ్**

**ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ లో ఉన్న టెర్రరిస్టులు, వాళ్లకు మద్దతు తెలిపే అక్కడి ప్రభుత్వం గజగజ వణికిపోతుంది. ఇది చాలదా.. సగటు భారతీయుడు గర్వంగా తలెత్తుకోవడానికి.:రాజాసింగ్**



**హైదరాబాద్ వెలుతురు మే 07:**
ఆపరేషన్ సింధూర్ పై విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా ఖండించారు. పహల్గాం ఉగ్రదాడి ప్రతిగా ఆ టెర్రరిస్టుల అడ్డాలపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు యావత్ ప్రపంచం అభినందిస్తుంటే రాష్ట్రంలోని కొందరు అర్బన్ నక్సలైట్లు వాళ్ల దేశద్రోహ బుద్ధిని బయటపెట్టుకున్నారని తీవ్రంగా మండిపడ్డారు. విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థిస్తుందా? లేక ఖండిస్తుందా? అని రాజాసింగ్ ప్రశ్నించారు. ఒకవేళ ఆమె వ్యాఖ్యలను దేశద్రోహంగా భావిస్తే వెంటనే సుజాతను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సరిహద్దులో కొందరు టెర్రరిస్టులు మనపై దాడి చేస్తుంటే, అంతకంటే ఎక్కువ మంది దేశం లోపలే ఉండి, దేశాన్ని బలహీనపరుస్తున్నారని దుయ్యబట్టారు. టెర్రరిస్టులను కాల్చి చంపినట్టుగానే, ఒక్కొక్క దేశద్రోహిని కూడా అదే స్థాయిలో చర్య తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందు నుంచి అర్బన్ నక్సలైట్లను పెంచిపోషిస్తుంది. ఇప్పటికైనా దేశ ప్రజల వైపు నిలబడాలంటే అలాంటి వాళ్లను దూరం పెట్టాలని లేకుంటే దేశ ప్రజలే కాంగ్రెస్ ను బొంద పెడుతారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వార్త విని పహల్గాం ఉగ్రదాడిలో భర్తలను కోల్పోయిన మహిళలు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వాళ్లకు టెర్రరిస్టులు చేసిన అన్యాయానికి భారత సైన్యం తగిన జవాబు చెప్పినట్టుగా వారు భావిస్తున్నారని తెలిపారు. భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సమయంలో భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఇప్పుడు కూడా ఎవరైనా భారత సైనికులు ఆత్మ స్థైర్యం దెబ్బతినేలా మాట్లాడినా, వ్యవహరించినా, వాళ్లను ప్రజలు బట్టలూడగొట్టి తరిమికొడతారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని రాజాసింగ్ హెచ్చరించారు.

# జోగు రామన్న కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు...

- వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సరికాదు...
- బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్...



**ఆదిలాబాద్ వెలుతురు మే 07:**
ఆదిలాబాద్ పత్తి కొనుగోలులో అక్రమాలు జరిగాయని, ఆ అక్రమాలలో ఎమ్మెల్యే సహకారం ఉందని మీడియా సమావేశంలో వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జోగు రామన్న మాటల్ని ఖండిస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జోగు రామన్న మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పత్రికా ప్రకటన విధులు చేశారు. ప్రకటనలో ఉన్న అంశాలు ఏంటంటే.... వాస్తవాలు తెలుసుకోకుండా, కనీస అవగాహన లేకుండా జోగు రామన్న మాట్లాడుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రికి నేను ఫిర్యాదు చేస్తేనే.. ఆదిలాబాద్ లో కొన్ని జిన్నింగ్ మిల్లులు ఎక్కువ పత్తి కొనుగోలు చేశారని ఆరోపణలు వస్తున్నాయని... కల్టివేషన్ చేయని వారికి కూడా కల్టివేషన్ చేసిన వారి వ్యవసాయ శాఖ పత్రాలు జారిచేసిన ఆరోపణలు వస్తున్నాయి..
రైతుల గురించి జోగు రామన్న మాట్లాడేటప్పుడు... ఆదిలాబాద్ లో జరిగినటువంటి అనేకమైనటువంటి కుంభకోణాలు లో ఆరోజు మంత్రిగా ఉన్నప్పుడు పేపర్లలో టీవీలలో వార్తలు వచ్చాయన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు కల్ప కుంభకోణం , హరితహారం కుంభకోణం, బీసీ కార్పొరేషన్ లో రుణాలకు, మీకు ప్రత్యక్షంగా పరోక్షంగా పాత్ర ఉందన్నారు..
నాడు నేడు రైతుల కొరకు ఆందోళన చేసి వారి కి అండగా నిలిచింది నేనునని గుర్తు చేశారు.. జోగు రామన్న మాట్లాడేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని హితో పలికారు..
నేను మాట్లాడితే నీకు కష్టమవుతది జోగు రామన్న..
నాకు సంబంధం లేనటువంటి వ్యవహారాలలో.. నా మీద బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి అన్నారు.. నీ మీద మాట్లాడాలంటే అనేకమైనటువంటి విశాలు ఉన్నాయన్నారు.. ప్రజలు నీకు ఒక శిక్ష ఖరారు చేశారన్నారు.. నాలుగుసార్లు ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు కానీ పనులు ఇప్పుడు పనులు ఇక్కడ పాయల్ శంకరకు పేరు వస్తుందో అని.. పాల్ శంకర్ కి పేరు వస్తే దాన్ని చూసి నువ్వు తట్టుకోలేవని చిల్లర రాజకీయాలు మానుకోవాలి అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వంతో విచారణ చేపట్టాలని కోరింది నేను.. వ్యవసాయ శాఖ మంత్రి కి కోరింది నేను.. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది నేను... కేంద్ర ప్రభుత్వం నిధులు రూపాయి రైతుకి అందాలని ఖర్చు పెట్టాలని.. మధ్య దళారులు ప్రభుత్వం మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం కేంద్ర బృందం పర్యటన చేసింది అన్నారు. నీతిగా నిజాయితీగా రాజకీయాలలో ఉండాలనుకుంటున్నాం.. ప్రజల అవసరాల కొరకు ప్రజల మంచి కొరకు పని చేయాలనుకున్న.. ఈరోజు మాజీలైన డబ్బుల బెడద డబ్బుల బాధ తప్పడం లేదన్నారు.. అక్రమాలు చేసే అలవాటు నీకు నువ్వు.. లాలూచీ పడే అలవాటు నీకు ఉందన్నారు..కార్యక్రమంలో నాయకులు ఆదినాథ్. ఆకుల ప్రవీణ్ రఘుపతి . జోగు రవి. దినేష్ మోటోలియ. రాజేష్. శ్రీనివాస్ వేద వ్యాస్. ముకుంద సూర్య నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీసీ ఉద్యోగుస్తుల్లారా పే బ్యాక్ టు సొసైటీ (సమాజానికి తిరిగి చెల్లించండి)

## -బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు



**హైదరాబాద్ వెలుతురు మే 07:**
అనేక త్యాగాలు,పూలే, సాహు మహారాజ్ పెరియార్,అంబేద్కర్ నుండి మండల్ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడి,బీసీలకు 27% రిజర్వేషన్స్ తీసుకొస్తే వాటి ఫలితంగా కాస్త విద్యా,ఉద్యోగ రంగంలోకి వచ్చాం అని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర తొలినాలలో (1993వరకు కేంద్రములో,1973 వరకు రాష్ట్రం లో)రిజర్వేషన్లు లేక 2,3 తరాలు నష్టపోయిన జాతి బీసీల జాతి అని అన్నారు.బీసీ లకు నేటికి బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీ,ప్రమోషన్ ల లో రిజర్వేషన్లు లేవు అందువలన కేంద్ర ఉద్యోగాలలో వారి శాతం నేటికీ 22% దాట లేదు.ఉద్యోగులు పొందిన బీసీ లు గుర్తించు కోవాల్సిన విషయమేమిటంటే మీరు పొందిన్ ఈ ఉద్యోగాలు ఎందరో బీసీ ల త్యాగ ఫలితాలు .అందువలన తిరిగి సమాజానికి పే బ్యాక్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది .మనం బ్రతకటం గొప్ప కాదు మన సమాజ అభివృద్ధి కి పని చేయడం కూడా మన భాద్యత ,అప్పుడే మన జీవితానికీ ఒక అర్థం,పరమార్థం అన్నారు. మీరు నిజమైన బిసి ఉద్యమ సంఘాలకు ఆర్థిక మద్దతు ఇవ్వండి .అది ఆ సంఘాలకు ఊపిరి పోస్తుంది.ఆర్థిక సమస్య ల తో కొట్టు మిట్టాడుతున్న సంఘాలు ఇంకా చురుకైన పాత్ర పోషిస్తాయి. ఆర్థిక సహాయానికి యాచించాల్సిన అవసరముండదు.ఇంకా నూతన సంఘాలు వచ్చి చురుకైన పాత్ర పోషిస్తాయి అలాగే మీ ఓట్లు బీసీ అభ్యర్థుల గెలుపు కు మాత్రమే ఉపయోగించండి లేకుంటే బీసీ ల అభివృద్ధి,సంక్షేమం కొరకు పాటు పడిన మహాను భావుల ఆత్మలు క్షోభిస్తాయి .బిసి రాజ కీయ నాయకత్వాన్ని కాపాడండి. మీ ఉద్యోగ నిర్వహణలో బీసీ లకు నిబంధనలకు లోబడి సహాయం చేయ గలరు.మీ సహాయం వారి జీవితాలను నిల బెట్ట వచ్చును అలాగే పదవి విరమణ పొందిన ఉద్యోగులు ఒక విషయం గుర్తుంచుకోండి ,80 సంవత్సరాల వరకు ఇంకా యువకులమే కాబట్టి మీ శక్తియుక్తుల్ని బీసీ ఉద్యమ వ్యాప్తికి వినియోగించండి తద్వారా మీ ఆరోగ్యం బాగుండడమే కాకుండా సమాజానికి మనం ఉపయోగపడేవాళ్ళం అవుతాంబీసీ లకు బ్యాక్ లాగ్ ఖాళీల పూర్తికి గాని,ప్రమోషన్ల లో రిజర్వేషన్స్ గానీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవాలంటే బీసీ ల ఐక్యతనే పరిష్కారం అని గుర్తు చేశారు.అట్లాగే బీసీ సమాజం దేశ జనాభాలో సగం పైగా ఉన్న రిజర్వేషన్ల విషయంలో 77 సంవత్సరాలుగా బీసీ ల కు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వివిధ వేదికలల లో దేశవ్యాప్తంగా బీసీల వెనుకబాటు తనం ముందుకొచ్చిన విషయం అందరికి తెలిసిందే.బీసీ ల ను రాజ్యాంగం లో బ్యాక్వర్డ్ క్లాస్ గా నిర్వచించటమే వారి వెనుక బాటు తనానికి ఒక కారణమమని అభిప్రాయ పడ్డారు . బీసీ ఉద్యోగులారా రాజ్యాంగ రక్షణ, భవిష్యత్ బీసీ సమాజా పరిరక్షణ కొరకు బీసీ ఉద్యోగ సంఘాలు చురుకైన పాత్ర పోషించాలని, ఎస్సీ/ఎస్టీ ల ను ఆదర్శం గా తీసుకొని ,సామాజిక స్పృహ తో పని చేయాలని తిరిగి సమాజానికి పే బ్యాక్ చేయ లని మన ఓటు మనమే వేసుకొని మన పాలన మనమే చేసుకోవడమే మన సమస్యలకు పరిష్కారం అన్నారు

# సంపాదకీయం..

## భారత్ గర్జన ... సింధూరం మెరిసింది..

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు.సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ - భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు- ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్న చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువారాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్ష్యిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్దాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

- ఉగ్రదాడులతో ఉపేక్షించరాదని నిర్ణయం
- ఉగ్రమూకల శిక్షణ స్థావరాల సమచారాం సేకరణ
- లక్ష్యిత దాడులనుసురక్షితంగా పూర్తి చేసేలా వ్యూహం

**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికాగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా






చేయగలిగారు. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50-100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు-.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్‌ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్‌ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50-100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం. మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు- చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ -టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా ÷-లగైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్‌మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు- ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20-25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు- ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్-రాజౌరి-రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ- మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు- ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు- ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు- బోర్డర్ యాక్షన్ టీ-మ్, స్నైపింగ్ -టె-క్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు. కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బ్యారక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు- సమాచారం. వీటితోపాటు- ఉగ్రవాదులకు బ్రెయిన్ వాష్ చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రి పెద్దఎత్తున ఇక్కడ నిల్వ చేస్తారు. ముజఫరాబాద్ లోని షవాయ్ నాలా క్యాంప్. ఇది 2000 సంవత్సరం నుంచి పనిచేస్తోంది. దీనికి హుజైఫా బిన్ యెమెన్, బైత్ ఉల్ ముజాహిద్దీన్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. లష్కరే కమాండర్ అబు దుజానా దీనికి ఇన్‌ఛార్జి.

# పాక్‌తో యుద్ధ పరిస్థితులు

## ప్రధాని మోడీ విదేశీ పర్యటనలురద్దు

**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**

పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాని మోడీ చేపట్టాల్సిన పలు విదేశీ పర్యటనలు రద్దయ్యాయి. రద్దుకు గల కారణాలను కేంద్రం వెల్లడించినప్పటికీ దేశీయ అంశాలకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా విదేశీ పర్యటనలు రద్దైనట్టు- తెలుస్తోంది. ఈ నెలలో క్రోయేషియా, నార్వే, నెదర్‌ల్యాండ్స్ పర్యటించాల్సి ఉండగా ఇది ర్దదైంది. మరో రెండు రోజుల్లో చేపట్టాల్సిన రష్యా పర్యటనను కూడా ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు. నాజీలపై సోవియట్ యూనియన్ విజయాన్ని పుస్కరించుకుని మే 9 విక్టరీ డే వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనాల్సి ఉండగా పర్యటన చివరి నిమిషంలో రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని రష్యా ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. భారత్ తరపున మరో అధికారి హాజరు కావొచ్చని అన్నారు. పహల్గాం దాడికి కారణమైన పాక్ ఉగ్రమూకలను అంతమొందించేందుకు భారత్ దయాది దేశంలోని ఉగ్రస్థావరాలపై సైనిక దాడులు బుధవారం అర్ధరాత్రి1.44 గంటలకు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం తొమ్మిది స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 70కి పైగా ఉగ్రవాదులు అంతమయ్యారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటు-ంబసభ్యులు 10 మంది కూడా అంతమయ్యారు. ఇదిలా ఉంటే, ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రధాని మోదీ రాష్ట్రపతి ముర్ముతో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అంతకుమునుపు, కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని పరిస్థితిని సమీక్షించారు. ఇక పహాల్గాం బాధితుల తరుపున ప్రతీకారం తీర్చుకున్న త్రివిధ దళాలను దేశప్రజలు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ప్రముఖులు మొదలు సామాన్యులకు సోషల్ మీడియావేదికగా సెల్యూట్ చేస్తున్నారు. ప్రధాని మోదీ కూడా త్రివిధ దళాలను, కేబినెట్‌ను ఈ సందర్భంగా ప్రశంసించారు.



# ఆపరేషన్ సింధూర్‌పై విదేశాలకు సమాచారం

***ఆయా దేశాలకు తెలియచేసిన అజిత్ ధోవల్***

**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**

పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకుంది. పీఓకే, పాకిస్తాన్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలపై 24 దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాదులు పదుల సంఖ్యలో మరణించారు. అయితే, ఈ దాడుల గురించి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రపంచదేశాలకు వివరించారు. భారతదేశానికి ఉద్రిక్తతల్ని పెంచే ఉద్దేశ్యం లేదని, ఒక వేళ పాకిస్తాన్ దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, దృఢంగా ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు- మిత్ర దేశాలకు వెల్లడించారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఎటాక్ చేసిన తర్వాత, అజిత్ దోవల్ యూకే, యూఎస్, సౌదీ అరేబియా, జపార్, రష్యా, ఫ్రాన్స్‌లతో మాట్లాడారు. తాము ఉగ్రవాద స్థావరాలను మాత్రమే టార్గెట్ చేశామని, సామాన్య ప్రజలు, పాక్ ఆర్మీ ఆస్తులపై దాడులు నిర్వహించలేదని తెలిపారు. భారత్ తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానం గురించి దోవల్ తన సహచరులతో పంచుకున్నారు. భారత్‌కు ఘర్షణను పెంచే ఉద్దేశ్యం లేదని, కానీ పాకిస్తాన్ తీవ్ర తరం చేయాలనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దోవల్ అమెరికా ఎన్ఎస్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, యూకే జోనాథన్ పావెల్, సౌదీ అరేబియా ఎన్ఎస్ఏ ముసైద్ అల్ ఐబాన్, యూఏఈ అధికారి షేక్ తహ్నూన్, జపాన్ అధికారి మసటాకా ఒకానోలతో మాట్లాడారు. చైనా సీపీసీ సెంట్రల్ కమిటీ- పొలిట్ బ్యూరో సభ్యుడు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి, ఫ్రెంచ్ అధ్యక్షుడి దౌత్య సలహాదారు ఇమ్మాన్యయేల్ బోనేతో మాట్లాడారు.

## పహల్గామ్ బాధిత మహిళల ప్రతీకారానికి చిహ్నమే ఆపరేషన్ సింధూర్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి మే 7 వెలుతురు:**
పహల్గాం ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతీ మహిళ ప్రతీకారానికి చిహ్నంగా చేపట్టింది ఆపరేషన్ సింధూర్ అని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులను ఉగ్రవాదులు అతి కిరాతకంగా చంపిన విషయం విదితమే. ఈ దాడిలో కేవలం పురుషులను మాత్రమే చంపి మహిళలకు వారి పసుపుకుంకుమలు దూరం చేసారు. ఈ బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు రంగంలోకి దిగిన భారత సైన్యం వారి నుదిటిన ఏ సింధూరాన్నైతే చెరిపేశారని ఉగ్రవాదులు విర్రవీగారో వారి మనుగడనే లేకుండా 'ఆపరేషన్ సింధూర్' పేరుతో భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపు దాడులు చేసి విజయవంతంగా ధ్వంసం చేసిన సందర్భంగా బుధవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తాలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ నాయకులతో కలిసి భారత్ మాతాకి జై, పాకిస్తాన్ డౌన్ డౌన్ నినాదాలతో టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉగ్రవాదుల కవ్వింపు చర్యలకు చూస్తూ ఊరుకున్నాం, దాడులు చేస్తున్నా సహించాం.. కానీ కళ్లెదుటే కట్టుకున్న వాళ్లను కాల్చేసి దిక్కున్నచోట చెప్పుకోమంటే ఎలా ఊరుకుంటాం..ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతీ మహిళ ప్రతీకారానికి చిహ్నంగా చేపట్టిన లిఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 7**
నకిరేకల్ లోని వినాయక పంక్షన్ హల్ యందు జరిగిన, ఈకార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల హడ్ హక్ కమిటీల ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ హడ్ హక్ కమిటీలు గ్రామ కమిటీలు చేసుకోవాలి. ఆ తరువాత అన్ని మండలాల ఫుల్ కమిటీలు ఆతరువాత నియోజకవర్గ కమిటీ అనుబంధం సంగాల కమిటీలు ఉండును, తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి యాతాకుల అంజయ్య అధ్యక్షతన జరిగిన, ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ అధ్యక్షుడు కుందారపు క్రిష్ణా చారి, ఎన్నికల పరిశీలకుడు పులుసు శేఖర్, పార్లమెంటు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీదర్ రెడ్డి , అదికార ప్రతినిధి నక్కారాంభనేష్ ముదిరాజ్ మాజి కార్యదర్శి లింగాల యాదయ్య, రాష్ట్ర యస్సీ సేల్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దొమ్మాటి సైదులు , నకిరేకల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అంతటి రాములు గౌడ్ ,నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బందారపు శివరాం ప్రసాద్ ,నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కొంపెల్లి అశోక్,రామన్న పేట మండల నాయకులు ఎండి ఫజల్ బిగ్ మండల మాజి ప్రధాన కార్యదర్శి చింతా రాజు, పార్లమెంట్ యస్సీ సేల్ నాయకులు శ్రీ చింతా లక్ష్మన్, పోషబోయిన మల్లేష్, ప్రభాకర్, వాలుగొండ చిరంజీవి, చెందే సైదులు, అంజయ్య , తదితరులు పాల్గొన్నారు.

## పల్లివాడ గ్రామంలో శ్రీ గంగా భవాని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 7**
నవగ్రహాల పూజ మరియు నవధాన్యాలు మరియు గంగాభవాని లింగమంతుల స్వామి ఆకు మంచమ్మ పోతరాజు ధాన్య పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు చిట్యాల వెంకటేశ్వర శాస్త్రి, ధనుంజయ శాస్త్రి, బ్రహ్మానందం స్వామి శాస్త్రి, మరియు గంగాభవాని గుడి కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల సైదులు యాదవ్, పెద్ద గొల్ల దండిగ పరమేష్, యాదవ్ సారీ గొల్ల పావిరాల అంజయ్య ,యాదవ్ మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్ యాదవ్ దండిగ పాండు యాదవ్, బై కాని నరసింహ యాదవ్, పోషబోయిన ఐలయ్య యాదవ్, దండిగా నాగరాజు యాదవ్, కల్లూరి నరసింహ యాదవ్, ఇప్పలపల్లి మత్స్యగిరి యాదవ్, పావిరాల శివ యాదవ్, బై కానీ పరశురాం యాదవ్, యాదవ కుల సభ్యులు, గంగాభవాని భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 7**
సర్నేనిగూడెం గ్రామంలో నూతనంగా ప్రతిష్టాపన చేసిన బొడ్రాయి, పెద్దమ్మ తల్లి, శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



# దేశ కోసం మహారుద్రయాగం...!

- సైనికులకు మద్దతుగా ర్యాలీ
- 10వరోజు భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి





**జహీరాబాద్ వెలుతురు మే 07:**
దేశం సంరక్షంగా ఉండాలని, లోక కళ్యాణం కోరుతూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్త క్షేత్రంలో చేపట్టిన మహా రుద్రయాగం 10వ రోజుకు చేరుకుంది. బుధవారం ఆలయంలో ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి, అవధూత గిరి మహారాజ్ ఆధ్వర్యంలో ఉదయం గోపూజ, గణపతి పూజ, జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, 11 :05 గంటలకు మహా రుద్ర యజ్ఞం ప్రారంభించి 12:11 గంటలకు పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు మాట్లాడుతూ రాక్షస పీడ నుండి దేశం విముక్తి పొందాలని, దేశాన్ని రక్షిస్తున్న సైనికుల సంక్షేమాన్ని కోరుతూ చేపట్టిన మహా రుద్రయాగం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. రాక్షస పీడ వదిలేంతవరకు యజ్ఞం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు వైదిక పాఠశాల విద్యార్థులు దేశ సైనికులకు మద్దతుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజీ మార్గం ద్వారా రాజీ పడదగ్గ కేసులను పరిష్కరించుకోవాలి..

### సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి...



**జహీరాబాద్ వెలుతురు మే 07:**
జూన్ 14 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను పునస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కోర్టు ఆవరణలో ప్యానెల్ న్యాయవాదులు మరియు పి.ఎల్.వి లతో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా రాజీ పడదగ్గ కేసులను గుర్తించి సత్వర పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. బాధితులు, కక్షిదారులు లోక్ ఆదాలత్ ద్వారా కేసు రాజీ చేసుకునేలా ప్యానెల్ న్యాయవాదులు మరియు పి.ఎల్.విలు సహకరించాలని సూచించారు. అలాగే లోక్ ఆదాలత్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కేసుల సత్వర పరిష్కారమార్గం చూపాలని సూచించారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా బాధితుల మరియు కక్షిదారుల విలువైన సమయాన్ని, డబ్బును ఆదాచేసిన వారమవుతామని అన్నారు. కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు, పి.ఎల్.వి లు పాల్గొన్నారు.

## భారతీయ మహిళల నుదుట సింధూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు" ఆపరేషన్ సింధూర్" తో ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చింది..

- ఉగ్ర మూకల పీచ మనిచేలా భారత్ ఆర్మీ మెరుపు దాడి ...
- ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి
- ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణంలి
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్...



**కరీంనగర్ వెలుతురు మే 07:**
పహల్గాం లో ఉగ్రవాదులు చేసిన దాడితో భారతీయుల రక్తం మరిగిందని , భారతీయ మహిళల నుదుట సింధూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు "ఆపరేషన్ సింధూర్ "తో ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చిందని , ఉగ్రముకల పీచమని చేల భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడాన్ని స్వాగతిస్తున్నామని , ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని , ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. " ఆపరేషన్ సింధూర్" పేరిట భారత్ ఆర్మీ చేపట్టిన మెరుపు దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు , ప్రార్థనలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దాడి జరిగిన 15 రోజుల తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుందన్నారు. అర్ధరాత్రి 1.28 భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఆపరేషన్ పాకిస్తాన్ , 0 ఆక్రమిత జమ్మూ కాశ్మీర్లోని 9 ఉగ్రవాద స్థావరాల ధ్వంసమే జరిగిందని తెలిపారు. బవహవల్ పూర్ లోని మసూద్ అజర్ స్థావరం సహా 9 ఉగ్రవాదుల స్థావరాలపై భారత దళాలు క్షిపని దాడులు చేశాయని , ఈ దాడిలో లష్కరే తోయిబా, జై ఏ మహమ్మద్ , హిజ్ బుల్ ముజాహిద్దీన్ వంటి భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థల స్థావరాలన్నీ ధ్వంసం అయ్యాయని , 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. విజయవంతంగా సాగిన ఆపరేషన్ సింధ్ తో దేశ సత్తా ఏంటో ముష్కరులకు, పాకిస్తాన్ కు, ప్రపంచానికి తెలిసి వచ్చిందన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా ఉగ్ర సంస్థల ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ముష్కరులకు , ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు గుణపాఠం లాంటిదని తెలిపారు. మోడీ ప్రభుత్వం , త్రివిధ దళాలు తీసుకున్న చర్యతో యావత్ దేశం, ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు మద్దతుగా నిలిచాయని తెలిపారు. ఆపరేషన్ సింధ్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందన్నారు. దేశ సత్తా చాటి చెప్పిన త్రివిధ దళాలకు , ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి బిజెపి జిల్లా శాఖ పక్షాన సెల్యూట్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, బిజెపి నార్త్ జోన్ ప్రెసిడెంట్ పాదం శివరాజ్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ అవదుర్తి శ్రీనివాస్,చిట్టిబాబు, మాసం గణేష్, రాము బత్తిని మహేష్ గౌడ్, పైడి ప్రసాద్ , ఆవునూరు భరత్, కొలిపాక అరవింద్, గడ్డం సందీప్,నిఖిల్, మధు తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సిపిఎం సన్మానం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 7**
సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఇటీవల విడుదలయ్యిన పదవ తరగతి, ఇంటర్ పరీక్ష ఫలితాల్లో, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించి, అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం ఆదర్శనీయమని అన్నారు. రాబోయే ఉన్నత చదువుల్లో, మరింత కష్టపడి కన్న తల్లిదండ్రులకు, పాలశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, అన్నారు. పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన సంగిశెట్టి రాజేష్, సిల్వేరు వరుణ్ ఇంటర్ పాలితాల్లో ప్రతిభ కనబర్చిన కునూరు స్పందన, శ్రీమోజు సందీప్ కుమార్లను షాలువాతో, సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, సిపిఎం శాఖ కార్యదర్శిఅంబటి మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్,పాల సంఘం చైర్మన్ బల్గురి ఉపేందర్,కునూరు వెంకటేష్,భారత మృత్యుంజయ, మిర్యాల భాస్కర్, రాపోలు ప్రభాకర్, దోమలపల్లి నర్సింహా, సిల్వేరు రాజు,అక్బర్, వర్కాల నాగరాజు,జెల్ల శ్రీనాదం,కునూరు గణేష్, గుంజె సైదులు, మార్త భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట కెనరా బ్యాంక్ మేనేజర్ గా చైతన్య మేడం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 7**
పట్టణ కేంద్రంలోని కెనరా బ్యాంక్ లో చైతన్య మేడం ఆఫీసర్ నుండి, బ్యాంకు మేనేజర్ ప్రమోషన్ సందర్భంగా వీడ్కోలు కార్యక్రమమం, బ్యాంక్ మేనేజర్ లాలూ నాయక్ నిర్వహించారు. కస్టమర్లకు కెనరా బ్యాంక్ సిబ్బంది సేవలు అందిస్తున్నారని, భవిష్యత్తులో, ఇంకా రామన్నపేట కెనరా బ్యాంకు మంచి పేరు రావాలని కోరారు. చైతన్య మేడం కి శాలువాతో సత్కరించి స్వీట్లు పంచారు. వారికి తెలంగాణ ఉద్యమ నేత టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్, బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కర్ణ కంటి వెంకటాచారి, లు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ సందీప్ బ్యాంకు సిబ్బంది,నిరంజన్ రెడ్డి శ్రీధర్, పాపయ్య, మనోజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## మే 20న దేశవ్యాప్తంగా సమ్మె విజయవంతం చేద్దాం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 7**
తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండలప్రధాన కార్యదర్శి నకరేకంటి రాము ఆధ్వర్యంలో రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి కి దేశవ్యాప్త సమ్మె సందర్భంగా సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికుల అందరిని పర్మనెంట్ చేయాలని కరోబార్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలి,51 వ జీవో రద్దు చేయాలి. 60వ జీవప్రకారంగా వేతనాలు ఇవ్వాలని, అన్ని రంగాల నుండి దేశవ్యాప్తంగా సమ్మె మే 20న విజయవంతం చేయాలనరు. ఈ కార్యక్రమంలో బొడ్డు రమేష్, కాడ యాదమ్మ, గాదె యాదయ్య, మొలకలపల్లి జయమ్మ, నకరికంటి వసంత, గాదె భారతమ్మ, నకరికంటి ప్రమీల, గాద మంగమ్మ, నకరికంటి ప్రమీల ,గాదె మంగమ్మ, జోగు లక్ష్మి, గాదె నరసింహ, మేడి పృద్వి తదితరులు పాల్గొన్నారు.

# హిందు ఆడబిడ్డల కసి "ఆపరేషన్ సింధూర్" తో నెరవేరింది

- ఆడబిడ్డల నుదుట సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులను "సింధూర్" పేరుతోనే మట్టుబెట్టిన మోదీ సర్కార్.
- ప్రతీకారం ఎలా ఉంటుందో మరోసారి రుచి చూపించిన భారత సైన్యం.
- బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి.



**కరీంనగర్ వెలుతురు మే 07:**
కాశ్మీర్ లోని పహల్గామ్ లో హిందువుల పై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన మారణహోమంకు ప్రతీకారంగా నిన్న అర్ధరాత్రి 1:44 నిమిషాలకు భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో 9 ఉగ్రవాద శిబిరాలను, స్థావరాల పై మెరుపు దాడి చేసి మట్టుబెట్టడంతో పాటు టెర్రరిస్టులను హతమార్చి హిందు ఆడబిడ్డల నుదుట సింధూరాన్ని తుడిచిన దానికి ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు ఆడబిడ్డల కసి నెరవేరినట్టయిందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. హిందు ఆడబిడ్డల కళ్లముందే తమ భర్తలను, తండ్రులను అతి కిరాతకంగా చంపి ఆడబిడ్డల నుదుట కుంకుమ తుడిచేసిన టెర్రరిస్టులను, వారి స్థావరాలను మట్టుబెట్టడానికి ఆపరేషన్ సింధూర్ ను భారత సైన్యం చేపట్టి ప్రతీకారం తీర్చుకోవడాన్ని యావత్ దేశం గర్విస్తోందని బేతి మహేందర్ రెడ్డి కొనియాడారు. కొంతమంది సెక్యూలర్ ముసుగులో ఉండి దేశానికి వ్యతిరేకంగా, మోదీ సర్కార్ కు వ్యతిరేకంగా తప్పుడు వార్తలను చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మీడియా, యూట్యూబ్ ఛానళ్ల వారికి ఇది చెంపదెబ్బ లాంటిదని, అలాగే ఎలక్ట్రానిక్ మీడియా డిబేట్స్ లలో కాంట్రవర్సీ స్టేట్మెంట్స్ ఇచ్చే పార్టీల నాయకులకు కూడా ఆపరేషన్ సింధూర్ ఒక చెంపదెబ్బ లాంటిదని మహేందర్ రెడ్డి ఘాటుగా ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారత్ సర్కార్ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను ఏ విధంగా మట్టుబెట్టాలో గతంలో సర్జికల్ స్ట్రైక్ ద్వారా, నేడు ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రతీకారం ఎలా తీర్చుకోవాలో ప్రపంచానికి భారత్ చాటి చెప్పిందని, అలాగే 9 ఉగ్రవాద శిబిరాలు అనగా స్థావరాల పై దాడి చేసి వందల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టితే పాకిస్థాన్ కు వచ్చిన నొప్పి ఏమిటోనని, ప్రతీకారం తీర్చుకుంటామని ఏకంగా పాకిస్థాన్ ప్రభుత్వమే స్టేట్మెంట్ ఇవ్వడాన్ని ఉగ్రవాద దేశంగా తమకు తామే ఒప్పుకున్న విషయాన్ని చైనాతో పాటు పాకిస్థాన్ కు మద్దతు తెలిపే దేశాలు పాకిస్థాన్ నిజస్వరూపాన్ని తెలుసుకోవాలని, ఈ ఆపరేషన్ సింధూర్ తో ఆగకుండా భవిష్యత్ లో ప్రపంచ పటంలో పాకిస్థాన్ అనే దేశమే లేకుండా చేయడమే లక్ష్యా%శీ%గా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇండియన్ ఆర్మీకి సెల్యూట్...

## ఫహల్గాం ఉగ్రవాదుల పైశాచిక చర్యకు భారత్ దీటైనస్పందనకు శ్రీకారం చుట్టింది....

**ఆపరేషన్ సింధూర్ తో దాయాది దేశానికి వార్నింగ్..**

**దేశ సత్తా చాటిన సైనిక దళాలకు, పీఎం మోడీ దార్శనిక నాయకత్వానికి ధన్యవాదాలు..**

**ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల జిల్లావ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో బిజెపి శ్రేణుల ప్రత్యేక పూజలు, ప్రార్థనలు..**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**కరీంనగర్ వెలుతురు మే 07:**

పహల్గంలో ఉగ్రవాదుల పైశాచిక చర్యకు భారత్ దీటైన స్పందన కు శ్రీకారం చుట్టిందని , పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై" ఆపరేషన్ సిందూర్" పేరుతో మెరుపు దాడులు చేసి , దేశ సత్తా చాటిన ఇండియన్ ఆర్మీకి, ప్రధానమంత్రి మోదీ దార్శనిక నాయకత్వానికి బిజెపి కరీంనగర్ జిల్లా పక్షాన సెల్యూట్ చేస్తున్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఆపరేషన్ సింధూర్ పేరిట భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాల లక్ష్యంగా దాడులు ప్రారంభించిన దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా





వ్యాప్తంగా బిజెపి శ్రేణులు అన్ని దేవాలయాల్లో ప్రత్యేక, పూజలు ప్రార్థనలు నిర్వహించారు.. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఇల్లంద కుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్ర దాడి తర్వాత భారతీయుల రక్తం మరిగిపోయిందన్నారు. ఉగ్రదాడికి భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుందని, మన నేలపై దాడి చేస్తే , శాంతికి విఘాతం కలిగిస్తే పరిణామాలు ఎలా ఉంటాయో దాయాది దేశానికి , ఉగ్రముకలకుతెలిసి వచ్చేలా ఆపరేషన్ సింధూర్ పేరిట చేపట్టిన మెరుపు దాడుల తో సమాధానం చెప్పిందన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట చేపట్టిన మెరుపు దాడులు పాకిస్తాన్లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా జరిగాయన్నారు. పాకిస్తాన్, పిఓకే లోడింగ్ 9 ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు దాడి చేసి ధ్వంసం చేశాయని తెలిపారు. ప్రధానంగా జెషే మహమ్మద్, లష్కరే తోబియా, హిజ్బుల్ ఉక్రముకల పీచమని చేయాలా, ఆయా సంస్థల హెడ్ క్వార్టర్స్ పై భారత సైన్యం విరుచుకుపడి , మెరుపు దాడులు చేసిందని తెలిపారు. పాక్ రాడార్లకు దొరకకుండా, కేవలం టెర్రర్ క్యాంపు లను టార్గెట్ చేసి దాడులు నిర్వహించిందని పేర్కొన్నారు. పాక్ ఆర్మీ, సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది లేకుండా , ఖచ్చితమైన ఉగ్రవాదుల శిబిరాల టార్గెట్లతో అర్ధరాత్రి 1.28 గంటలకు మొదలైన ఆపరేషన్ సిందూర్ 9 చోట్ల జరిపిన దాడుల్లో వందమంది టెర్రరిస్టులు హతమయ్యారని తెలిపారు. న్యాయం గెలిచిందని , ఉగ్రవాదులకు , పాకిస్తాన్ కు, ప్రపంచానికి భారత సత్తా ఏంటో తెలిసి వచ్చిందన్నారు. ఆపరేషన్ సింధూర్ కు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయని, సోషల్ మీడియా వేదికగా మేరా భారత్ మహాన్, జైహింద్ అని మద్దతు తెలియజేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఆకుల రాజేందర్, సంపత్ రావు, రాంబాబు, షఫి, దేవేందర్, విజయ్, సమ్మయ్య, దుర్గయ్య, సాయిరెడ్డి, చుక్కల్ రెడ్డి, గోపాల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఉగ్రవాద చర్యలకు ప్రతికార చర్యగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో అపరేషన్ సింధూర్ విజయవంతం అయింది

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు మే 07:**

ఉగ్రవాద చర్యలకు ప్రతికార చర్యగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో అపరేషన్ సింధూర్ విజయవంతం అయిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారికి ఆపరేషన్ సింధూర్ విజయవంతంతో ఆత్మకు శాంతి చేకురుతుందన్నారు. ఈ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత దేశం వైపు చూడాలంటే ఇతర దేశాలకు వణుకు పుట్టించేలా చేసిందన్నారు. ప్రజలు కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి అండగా ఉండాలని కోరారు.. కార్యక్రమంలో బిజెపి జిల్లా పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో రైల్వే బోర్డ్ చైర్మన్ ను కలసిన గౌ.జి నగేష్ ఎంపీ



**న్యూఢిల్లీ వెలుతురు మే 07:**

బుధవారం రోజున ఢిల్లీలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ రైల్వే బోర్డ్ చైర్మన్ శ్రీ. సతీష్ కుమార్ గారిని కలసి ఈక్రింది పనులు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

LC no. 29, 30 ROB, RUB గురించి తాంసి బస్టాండ్ LIC ఆఫీసు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు గురించి.

రైల్వే అండర్ బ్రిడ్జి 169/56 K.M బొరజ్ వద్ద పనుల గురించి.

రైల్వే అండర్ బ్రిడ్జి 163/8-9 ఆదిలాబాద్ వద్ద గురించి.

కాగజ్ నగర్ లో వందే భారత్ రైలు స్టాప్ నిలుపుటకు వినవించగా వారు సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## సౌత్ ఏషియాన్ ఇంటర్ నేషనల్ గేమ్స్ లో సత్తా చాటిన డేవిడ్ ఫ్రాన్సిస్...

- లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రోలో 3బంగారు పథకాలు సాదించిన డేవిడ్....
- అభినందించిన పలువురు ప్రముఖులు, కళాకారులు....



**వెలుతురు, హైదరాబాద్ 07మే :**



ఇంటర్ నేషనల్ సౌత్ ఏసియాన్ గేమ్స్ ఇండోనేపాల్ లో.. రంగశాల స్టేడియం పోక్రాలో ఈ నెల 4 నుంచి 7 వరకు జరిగిన పోటీల్లో హైదరాబాద్ నగరానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు దేవి డ్ ఫ్రాన్సిస్ సత్తాచాటారు. ఈ పోటీ ల్లో నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, థాయి ల్యాండ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలు పాల్గొన్నాయి. ఇండియా నుండి పాల్గొన్న 74 సంవత్సరాల విభాగంలో లో డేవిడ్ ఫ్రాన్సిస్ లాం గ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రోలో 3బంగారు పథకాలు సాధించారు. గతంలో రాష్ట్ర జాతీయ స్థాయిలో బంగారు పథకాలు సాధిం చారు. ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారు పథకాలు సాదించాలనే పట్టుదలతో సాధన చేసినట్లు ఆయన తెలిపా రు. ఇంటర్నేషనల్ లో పాల్గొనే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోని, కనీసం వారికీ వేదికమీద సన్మానించి ప్రోత్సహిం చాలని డేవిడ్ ఫ్రాన్సిస్ తెలిపారు. 74 సంవ త్సరాల వయసులో అతని పట్టుద లను క్రీడాకారులు అందరు అభినం దించారు. డేవిడ్ ఫ్రాన్సి స్ ఇంకా ఎన్నో ఇంటర్నేషనల్ లో పాల్గొని బంగారు పథకాలు సాధించాలని శివ సాయి ఎన్ క్లైవ్ కాలనీ కాప్రా హైదరాబాద్ వాసులు రాష్ట్ర జాతీ య క్రీడాకారులు కోరారు.

## ఆపరేషన్ సింధూరం విజయవంతం పట్ల హర్షం వ్యక్తంచేసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మే 07:**

బుధవారం రోజున ఉదయం పాకిస్తాన్ పై భారత్ చేసిన 'ఆపరేషన్ సింధూరం' విజయం కావడంతో దేశమంతటా విజయోత్సవ సంబరాలు కొనసాగుతున్నాయనీ బీసీ సంక్షేమ సంఘం తరపున హర్షం ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడి కి నిరసనగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం చేపట్టిందని, భారత ప్రభుత్వం ఉగ్రవాద స్థావరాల పై చేసిన దాడి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పై గట్టి చప్పట్లతో అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా.. పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూర శ్రీనివాస్ రవీందర్ పాల్గొన్నారు.

## రాశి సీడ్స్ వారి ప్రత్తి రకం రాశి స్విఫ్ట్ పై రైతు సమృద్ధి సదస్సు

- డివిజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి




**చండూర్ వెలుతురు మే 07:**

రాశి సీడ్స్ వారు ప్రత్తి పంట పై రైతు సమృద్ధి సదస్సు నల్గొండ జిల్లా చండూర్ మండలంలోని బంగారిగడ్డ లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం లో రాశి కంపెనీ డివిజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, టి ఎస్ ఎం రోహిత్ మాట్లాడుతూ ప్రత్తి పంటలను ఆశించే చీడపీడలు మరియు తెగుళ్ల పై అవగాహన కల్పించారు . అలాగే కొత్త రకమైన రాశి స్విఫ్ట్ హైబ్రిడ్ ను రైతుల సమక్షం లో ఆవిష్కరించారు . అలాగే గత సంవత్సరం రాశి స్విఫ్ట్ పండించి అధిక దిగుబడులు పొందిన రైతులను సన్మానించి ప్రశంశ పత్రాలు అందించడం జరిగింది . ఈ కార్యక్రమం లో రైతులు శంకర్, యాదయ్య, వెంకటయ్య, నర్సింహారావు, మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ మాకు తొందరగా పంట చేతికొచ్చి గులాబీ రంగు పురుగు ఉధృతి పెరగకుండా ఎకరానికి 15 నుంచి 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని మరియు గుడ్డి ప్రతి లేని పంట పొందామని చెప్పారు . ఈ స్విఫ్ట్ రకం రసం పీల్చే పురుగులను తట్టుకుని ,ప్రత్తి ఏరడానికి సులువుగా ఉందని మరియు పెట్టుబడి ఖర్చు బాగా తగ్గిందని చెప్పారు . ఈ కార్యక్రమం లో సుమారు 400 మంది రైతులు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు, రాజు ,నవీన్ ,భూపాల్ ,శ్యాంసుందర్ ,రమేష్ లు మరియు డిస్ట్రిబ్యూటర్ రామలింగేశ్వర ట్రేడర్స్ బిక్షం మరియూ డీలర్స్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు .

## భువన్ రిభు వరల్డ్ జురిస్ట్ అసోసియేషన్ ద్వారా గౌరవించబడిన తొలి భారతీయ న్యాయవాది

- డా. బండి సాయన్న, అధ్యక్షుడు, స్కోప్ సంస్థ

**హైదరాబాద్ వెలుతురు మే 07:**




ప్రముఖ బాలల హక్కుల న్యాయవాది, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) వ్యవస్థాపకుడు భువన్ రిభు, డొమినికన్ రిపబ్లిక్లో జరిగిన వరల్డ్ లా కాంగ్రెస్లో వరల్డ్ జురిస్ట్ అసోసియేషన్ (డబ్లియు జె ఎ) నుండి 'మెడల్ ఆఫ్ ఆన్ర్' పురస్కారాన్ని స్వీకరించారు. ఈ ఘనత పొందిన తొలి భారతీయ న్యాయవాదిగా ఆయన గుర్తింపు పొందారు.



భువన్ రిభు తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బాలల రక్షణ చర్యల్లో సుదీర్ఘకాలంగా పాల్గొంటున్నారు. అక్కడ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) సంస్థ, స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్)తో కలిసి బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి సమస్యలను నివారించేందుకు స్థానిక కార్యక్రమాలకు మద్దతు ఇస్తూ, వాటిని నడిపిస్తోంది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) అనేది బాలల రక్షణ కోసం ప్రపంచంలోనే అతిపెద్ద చట్టపరమైన నెట్వర్క్, ఇది భారతదేశం అంతటా 416కు పైగా జిల్లాల్లో ఎన్జీఓ భాగస్వాములతో కలిసి పనిచేస్తోంది. స్కోప్ సంస్థ, జె ఆర్ సి యొక్క స్థానిక భాగస్వామిగా, భువన్ రిభు చట్టపరమైన, వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో, జిల్లాలను 2030 నాటికి బాల్యవివాహాల నుండి విముక్తి చేయడానికి కట్టుబడి ఉంది. భువన్ రిభు చట్టపరమైన జోక్యాలు తెలంగాణలో బాలల హక్కుల విధానాలను ప్రభావితం చేశాయి, వీటి ద్వారా ఈ జిల్లాల్లో పేదరికానికి గురైన

పిల్లలకు లాభం చేకూరింది. ఈ అంతర్జాతీయ గుర్తింపు, జిల్లా స్థాయి బాలల రక్షణ కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుంది. 2030 నాటికి సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలను బాల్యవివాహాల నుండి విముక్తి చేయడానికి చర్య తీసుకోవాలని పిలుపు ఇస్తుంది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ బాలల హక్కుల న్యాయవాది భువన్ రిభు , డొమినికన్ రిపబ్లిక్లో జరిగిన వరల్డ్ లా కాంగ్రెస్లో వరల్డ్ జురిస్ట్ అసోసియేషన్ (డబ్ల్యూ జె ఎ) నుండి 'మెడల్ ఆఫ్ ఆన్ర్' పురస్కారాన్ని స్వీకరించారు. ఈ ఘనత పొందిన తొలి భారతీయ న్యాయవాదిగా ఆయన గుర్తింపు పొందారు. భువన్ రిభు 60కి పైగా పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్లను నడిపించి, సుప్రీం కోర్టు, వివిధ హై కోర్టుల్లో ముఖ్యమైన తీర్పులను సాధించారు. ఆయన 2011లో నడిపిన కేసు, మానవ అక్రమ రవాణాను యునైటెడ్ నేషన్స్ పాలెర్మో ప్రోటోకాల్కు అనుగుణంగా నిర్వచించడంలో కీలక పాత్ర పోషించింది. 2013లో మిస్సింగ్ చిల్డ్రన్పై ఆయన నడిపిన ప్రచారం, భారతదేశం యొక్క చట్టవ్యవస్థలో మిస్సింగ్ చిల్డ్రన్ కేసులను ఎలా చూడాలో మార్పు తీసుకువచ్చింది. ఆయన బాలల లైంగిక దుర్వినియోగం - ఆన్లైన్, ఆఫ్లైన్ - వ్యతిరేక చట్టసమ్మతులను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. బాలల అత్యాచారం, బాల్యవివాహాలపై చట్టాలను బలోపేతం చేయడంలో సహకరించారు. ఆయన రూపొందించిన పి ఐ సి కె టి వ్యూహం, బాల్యవివాహాలను ముగించడానికి, 'వెన్ చిల్డ్రన్ హ్యావ్ చిల్డ్రన్' అనే పుస్తకంలో వివరించబడింది, ఇది 2024లో సుప్రీం కోర్టు మార్గదర్శకాల్లో ఆమోదించబడింది. ఈ గ్లోబల్ గౌరవం, జిల్లా స్థాయి బాలల రక్షణ కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుంది. 2030 నాటికి సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలను బాల్యవివాహాల నుండి విముక్తి చేయడానికి చర్య తీసుకోవాలని పిలుపు ఇస్తుంది.

## రైతు సోదరులు తమ వ్యవసాయ భూమి గుర్తింపు సంఖ్య పొందుటకు పేరు నమోదు చేసుకోండి

- మండల వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:** అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు గ్రామంలో రైతుల వ్యవసాయ భూమి గుర్తింపు సంఖ్య పొందుటకు మన్ననూరు రైతు వేదికలో రైతు సోదరులు తమ వ్యవసాయ భూమి గుర్తింపు సంఖ్య కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి తెలిపారు.రైతు సోదరులకు గుర్తింపు సంఖ్య ఇవ్వడము ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ పథకాలు పొందుటకు సులభతరం అవుతుందని ఆయన అన్నారు. ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోన్ నెంబర్ ఫోను తమ వెంట తీసుకొని రావాల్సిందిగా ఆయన సూచించారు. చేతిలో తన ఫోను ఉంటే సరిపోతుందన్నారు తుర్కపల్లి, వెంకటేశ్వర్లభావి, వటవర్లపల్లె, మన్ననూరు రైతులు త్వరగా వచ్చి గుర్తింపు సంఖ్య కొరకు పేరు నమోదు చేస్కోవలసినదిగా ఆయన రైతులను కోరారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదం స్థావరాలపై భారత సైన్యం చేసినటువంటి దాడి ఒక భారతీయుడిగా గౌరవంగా ఉంది

- బిజెపి క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్

**ఇబ్రహీంపట్నం వెలుతురు మే 07:**



పాకిస్తాన్ ఉగ్రవాదం స్థావరాలపై భారత సైన్యం చేసినటువంటి దాడి ఒక భారతీయుడిగా గౌరవంగా ఉందని భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. గత నెల జమ్మూ కాశ్మీర్ లో హిందూ అమ్మాయిల తిలకానికి దూరం చేసిన ఉగ్రవాదులకు సరియైన జవాబుగా ఆపరేషన్ సింధూర్ అనే నామకరణం చేసి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్తాన్ లోని 9 ఉగ్రవాద సవరాల పై యుద్ధం చేయడం చాలా సంతోష కరమైన విషయమని ప్రతి భారతీయుడు భారత ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన సమయం అని వారు అన్నారు. ఆపరేషన్ సింధూరం లో నాయకత్వం వహించిన కర్నూల్ సోఫియా ఖురేషి , విన్ కమాండర్ నో వ్వికి సింగ్ నాయకత్వం వహించడం నారీ శక్తికి దేశం ఎల్లప్పుడూ జైజై లు కొడుతుందని వారు అన్నారు.

# ఆపరేషన్ సిందూర్

- తాజా పరిణామాల నేపథ్యంలో సిఎం సమీక్ష



**అమరావతి,మే7( వెలుతురు):**

ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాలు, సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజధాని అమరావతిలో సమీక్ష నిర్వహించారు. నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారులతో బాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సమావేశంలో పాల్గొన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్, వైద్య ఆరోగ్య, పర్యాటక, దేవదాయ, రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఇక, ఆన్ లైన్ విధానంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నావీ, ఎయిర్ పోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు రివ్యూకు హాజరయ్యారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, సన్నద్ధతపై చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ, పరిస్థితులపై ప్రజలకు అవగాహణ కల్పించడం పై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై ఈ సమావేశంలో సమీక్ష జరిపారు.

## అంతం కాదిది..ఆరంభం మాత్రమే

- అసలు సినిమా ముందుంది
- ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**

అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.దపహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత్ పెద్దఎత్తున విరుచుకుపడింది. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు- భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు- సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. తాజాగా ఈ విషయంపై కేంద్రం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరులతో మాట్లాడారు.

## ఘనంగా వాసవి మాత పుట్టినరోజు వేడుకలు
# అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆర్యవైశ్యులు

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**



ఆర్యవైశ్యుల కులదైవం అయిన వాసవి మాత కన్యకా పరమేశ్వరి వైశాఖ శుద్ధ పాడ్యమి దశమి నాడు జన్మించారు. ఆ వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా ఆర్యవైశ్యులు ఘనంగా కుల దేవత జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శివాలయం నుండి ఊరేగింపుగా కన్యకా పరమేశ్వరి క్షేత్రానికి తీసుకువచ్చి పూజలు నిర్వహించారు. ఆత్మ గౌరవానికి అవమానానికి జరిగిన పోరాటంలో చక్రవర్తి కన్యకా పరమేశ్వరి దేవి నీ చూసి వివాహా%శీ% చేసుకుంటానని ఆ సందర్భంలో కుసుమ శెట్టి యుద్ధం ప్రకటించాడు కానీ కన్యకా పరమేశ్వరి దేవి యుద్ధ%శీ% వల్ల ప్రాణహాని జరుగుతుందని ఉద్దేశంతో 102 హోమగుండాలను తయారుచేసి 102 హోమగుండాలలో ఆత్మ త్యాగం చేసిన కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మాహుతి రోజు ఆమె జన్మదినాన్ని 102 గోత్రాల వారు కచ్చితంగా ఆర్యవైశ్యులు ఆ వేడుకలు జరుపుకుంటారని రాష్ట్ర ఆర్యవైశ్య అఫీషియల్ ప్రొఫెషనల్ సెక్రెటరీ సంబు వెంకటరమణ తెలిపారు.ఆత్మ గౌరవానికి విలువ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మహత్య చేసుకున్న కన్యకా పరమశ్వరి దేవి యొక్క చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని రెండు రాష్ట్రాల ఆర్యవైశ్యులు కోరుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యురాలు సంపు శోభ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రీజినల్ చైర్మన్ సత్యనారాయణ,పద్మజ జిల్లా ఆర్యవైశ్య కార్యదర్శి పాపి శెట్టి భాగ్యలక్ష్మి శ్యాంసుందర్ పదర మండలాల బిజెపి అధ్యక్ష కార్యదర్శులు ఆర్యవైశ్యులు గీత కవిత పద్మ కంశెట్టి శ్రీనివాస్ అశోక్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# చేయి చేయి కలుపుదాం బాలకార్మిక వ్యవస్థ- నిర్మూలిద్దాం

- 18 సంవత్సరాలలోపు పిల్లలతో పనులు చేపిస్తే కఠిన చర్యలు
- కోనేరు సంస్థ కో ఆర్డినేటర్లు ఎ బాలకృష్ణ, తిరుపతయ్య, ఎం డి ఇస్మాయిల్, శ్రీనివాసులు

**వెలుతురు న్యూస్, పదర, అమ్రాబాద్:**




పదర మండల కేంద్రంలో బాలకార్మిక వ్యవస్థ–నిర్మూలిద్దామని.18 సంవత్సరాలలోపు పిల్లలతో పనులు చేపిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని .సి ఏ సి ఎల్ (క్యాంపెయిన్ అగేనిస్ట్ చైల్డ్ లేబర్) లో బాగంగా కోనేరు సంస్థ ఎం డి ఇస్మాయిల్ మట్లాడుతూ బుదవారం పదర మండల కేంద్రము లో సి ఏ సి ఎల్ (క్యాంపెయిన్ అగేనిస్ట్ చైల్డ్ లేబర్) ఆధ్వర్యంలో 44 రోజుల క్యాంపెయిన్ పోస్టర్స్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా సమావేశం నిర్వహించి అనంతరం వీధుల గుండా బాల్యం పిల్లల హక్కు అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు 18 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ బడికే వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లో కూడ పనికి పంపించవద్దని తల్లిదండ్రులను కోరారు. బాల్యం ఎవరి సొత్తు కాదని అది వారి జన్మ హక్కు అని,బాల్యం వారికే దక్కాలని, లేదంటే బాలలమానసిక పరివర్తన వికసించదని అని అన్నారు. గ్రామంలో బడిబయట ఉన్న పిల్లలందరూ పాఠశాలలో ఉండే విధంగా యువజన, మహిళా సంఘాలు అధికారులు ప్రజాప్రతినిధులుకృషి చేయాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను ఎక్కడైనా ప్రమాదకర పనులలో పేట్టరాదని ఎవరైనా యజమానులు పెట్టుకుంటే జరిమానాలతోపాటు కేసులు నమోదు చేస్తారని అన్నారు. పిల్లలను ఇతర ప్రాంతాలకు రవాణా చేయకూడదు. . బాల కార్మిక నిషేధ చట్టమ్ ప్రకారం శిక్షలు పడతాయి అని అదేవిధంగా గ్రామాలలో సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ నాగరాజు గౌడ్ . కానిస్టేబుల్ శంకర్ జిల్లా బాలల సంరక్షణ అధికారి సృజన.అంగన్వాడి టీచర్లు నారాయణమ్మ. పద్మ. విజయ. మహిళా సంఘాల ప్రతినిధులు. యువకులు కోనేరు సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ కుంభకోణం

- ధాత్రి మధుకు 21వరకు కోర్టు రిమాండ్

**విజయవాడ,మే7( వెలుతురు):**




వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో 'క్యామ్‌సైన్' డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ అలియాస్ ధాత్రి మధుకు విజయవాడ కోర్టు మే 21వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసిన పోలీసులు.. విజయవాడకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నేడు కోర్టులో హాజరు పరిచారు. దీంతో మధుకు న్యాయస్థానం 14 రోజుల పాటు- రిమాండ్ విధించడంతో అతడిని పోలీసులు విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో కుంభకోణం కేసులో ఏ2గా ఉన్న క్యామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమి-టె-డ్‌కు మధుసూదన్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు మూల్యాంకనంలో భారీ అక్రమాలకు క్యామ్‌సైన్ తెరలేపిందని, హాయ్‌ల్యాండ్ వేదికగా మాన్యువల్ మూల్యాంకనమే చేపట్టలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. కానీ మూల్యాంకనం చేసినట్లు–గా నమ్మించేందుకు అర్హత లేని వ్యక్తులు, అనామకులు, గృహిణులను తాత్కాలికంగా నియమించుకుని నాటకం నడిపించింది. వారిని పోలీసులు విచారించగా తాము జవాబు పత్రాలను కనీసం తెరిచి చూడలేదని, క్యామ్‌సైన్ యాజమాన్యం చెప్పిన మార్కులు మాత్రమే వాటిపై నమోదు చేశామని వెల్లడించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్–10 పంచవటి కాలనీలోని క్యామ్‌సైన్ మీడియా కార్యాలయంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు అధికారులు.. మధుసూదన్‌ను సుదీర్ఘంగా విచారించారు. ఈ కుంభకోణంలో ఆయన ప్రమేయంపై కీలక సమాచారం రాబట్టారు. విచారణ ముగిసిన అనంతరం మంగళవారం రాత్రి అతడిని అరెస్టు చేశారు.

## వంశీ రిమాండ్ మరోమారు పొడగింపు

- 21 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు

**విజయవాడ,మే7( వెలుతురు):**



మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. వంశీ రిమాండ్‌ను మరోసారి పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ.. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో ఈరోజు ఆయనను పోలీసులు జిల్లా జైలు నుంచి తీసుకుని సీఐడీ కోర్టులో హాజరుపరిచారు. వంశీకి ఈనెల 21 వరకు రిమాండ్ పొడిగించింది కోర్టు. ఆ వెంటనే ఆయనను తిరిగి జిల్లా జైలుకు తరలించారు. మంగళవారం సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి ఎదురుదెబ్బే తగిలింది. ఈ కేసులో రిమాండ్ ముగియడంతో వంశీని విజయవాడ కోర్టులో హాజరుపర్చగా.. ఈనెల 13 వరకు రిమాండ్‌ను పొడిగించింది న్యాయస్థానం. ఈ కేసులో వంశీతో పాటు– వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. నిన్న వీరందరి రిమాండ్ ముగియడంతో కోర్టులో హాజరుపర్చగా.. రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో పరారీలో ఉన్న పలువురిని పట్టు–కునేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. కాగా.. వంశీని కుటు–ంబసభ్యులతో గంట పాటు మాట్లాడేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

## కెనాల్‌లో మునిగి వృద్ధురాలితో సహా ఇద్దరు పిల్లల మృతి

**అనంతపురం,మే7( వెలుతురు):**

కల్లూరు గ్రామం విషాదం చోటు– చేసుకుంది. కెనాలో ఈతకు దిగి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కాగా ఒకరు వృద్ధురాలు.. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు, ప్రశాంతి దంపతులకు లిడియా(12), జాషువా(9) ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు తాడిపత్రిలో నివాసం ఉంటున్నారు. పాఠశాలకు సెలవులు రావడంతో కల్లూరులో నివాసం ఉంటున్న నాయనమ్మ నాగలక్ష్మమ్మ వద్దకు వచ్చారు. ఈ క్రమంలో నాగలక్ష్మమ్మతో కలిసి పిల్లలిద్దరు బుధవారం బట్టలు ఉతకడానికి కెనాల్ వద్దకు వెళ్లారు. అక్కడ పిల్లలు కెనాల్‌లో ఈతకు దిగారు. కెనాలో లోతు ఎక్కువగా ఉండటంతో పిల్లలు మునిగి పోతుండగా వారిని కాపాడటానికి నాగలక్ష్మమ్మ దిగింది. దీంతో ముగ్గురు మునిగి మృతి చెందారు. కెనాల్‌లో మతదేహాలను చూసిన స్థానికులు బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ రామాంజనేయరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిమిత్తం మృత దేహాలను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# దేశంలో భయానక పరిస్థితులు లేవు

- ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబాద్,మే7( వెలుతురు):**



దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు– సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.

## హైదరాబాద్‌లో విజయవంతంగా మాక్ డ్రిల్

- సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం

**హైదరాబాద్,మే7( వెలుతురు):**

పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు– ఈ కార్యక్రమం కొనసాగింది.

## ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

● ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ



**హైదరాబాద్,మే7( వెలుతురు):**
పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందించారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

● ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కెసిఆర్



**హైదరాబాద్,మే7( వెలుతురు):**
భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టు–గా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## మరణించిన ఉగ్రవాదులకు సైన్యం సెల్యూట్

● అంతిమయాత్రలో పాల్గొన్న సైనికాధికారులు



**లాహోర్,మే7( వెలుతురు):**
చనిపోయిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ కన్నీరు కారుస్తోంది. వారి అంత్యక్రియలకు హాజరై భారతదేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న దృశ్యాలు బయటికొచ్చాయి. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని పాకిస్థాన్ నిరంతరం అబద్ధాలు చెబుతూనే ఉంటుంది. మేమూ ఉగ్రవాదం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని మొసలి కన్నీరు కారుస్తూనే ఉండే పాక్ దుర్భుద్ధిని చాటుకుంది. పాక్ సైన్యానికి, ఉగ్రవాదులకు ఉన్న అనుబంధాన్ని ప్రపంచానికి తేటతెల్లం చేసింది. భారత వైమానిక దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉగ్రవాదులపై చర్య పేరుతో దాయాది దేశం ప్రపంచాన్ని ఎలా మోసం చేస్తుందో ఈ ఉదంతమే గుర్తు చేసింది.. భారత దాడిలో మృతి చెందిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ సైన్యం రోదిస్తోంది. లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియల ఊరేగింపులో పాకిస్థాన్ సైన్యం, పోలీసులు, ఐఎస్ఐ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉగ్రవాదికి కన్నీటి వీడ్కోలు పలికారు. పాకిస్తాన్ ఆర్మీ అధికారులు శవపేటికల ముందు తలలు వంచి నిలబడి ఉన్న కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## భూమిని లాగేసుకున్న వైకాపా నేతలు

● పురుగులమందు డబ్బాలతో రైతు కుటుంబం ఆందోళన




**ఒంగోలు,మే7( వెలుతురు):**
మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఉదయం పురుగుల మందు డబ్బాలతో బోడపాడు రైతు కుటుంబం ధర్నా చేపట్టింది. తమ భూమిని గత వైసిపి ప్రభుత్వంలో వైసీపీ సర్పంచ్ బంధువులు అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారని బాధితులు వాపోయారు. భూమి విషయాన్ని అడిగితే తమపై దాడి చేశారని కన్నీటి సంద్రమయ్యారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ స్పందించడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి పోయేది లేదని పురుగుల ముందు డబ్బాలతో బాధితులు అక్కడే బైఠాయించారు. రైతు కుటు–ంబం నిరసనకు తహశీల్దార్ చిరంజీవి స్పందించారు. కారకులకు నోటీ–సులిచ్చి న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# ఆపరేషన్ సిందూర్.. బలగాలకు పవన్ సెల్యూట్



### మోడీ నాయకత్వంలో ఉగ్రవాదం అంతానికి బాసట
### సైనిక చర్యలపై ఎవ్వరూ అతిక్రమించి పోస్టులు పెట్టరాదు
### పెడితే ఖబర్దార్ అని హెచ్చరించిన పవన్ కళ్యాణ్

**హైదరాబాద్,మే7( వెలుతురు):**
పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యలను పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కళ్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కళ్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిదని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్ఫ్లుయోన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కళ్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.




## ఆపరేషన్ సింధూర్ పేరు ఎందుకు పెట్టారో తెలుసా..

**హైదరాబాద్, మే 7, ( వెలుతురు)**
పహల్గామ్‌దాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకుని కాల్చి చంపి ఎందరో మహిళల నుదుటి సిందూరం తుడిచేసిన కారణంగానే ఆపరేషన్‌కు 'సింధూర్' అని నామకరణం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిలో కళ్లముందే భర్తలను కోల్పోయిన భార్యలకు చేసే న్యాయమే ఆపరేషన్ సింధూర్. కేంద్రం ఆ అర్థంలోనే ఈ ఆపరేషన్‌కు ఆ పేరు ఖరారు చేసింది. అదీగాక కుంకుమ పువ్వుకు ప్రసిద్ధి గాంచిన కశ్మీర్ లోయలో పహల్గామ్ ఉగ్రదాడులతో పాకిస్తాన్ రక్తం పారించింది. పాక్ ఉగ్రదాడికి జవాబుగా ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతీకార దాడులు చేపట్టింది భారత సైన్యం.పహల్గామ్‌లో రక్తం పారించిన ఉగ్రవాద దాడికి భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. దాడి జరిగిన తర్వాత బిహార్‌లో ప్రధానమంత్రి వార్నింగ్ ఇచ్చినట్టుగానే వారి స్థావరాల్లో వారికి సమాధి కట్టేశారు. కొన్ని రోజుల నుంచి పక్కా సమాచారాన్ని సేకరించి ఉగ్రస్థావరాల లెక్కలు తీసి మరీ టార్గెట్ చేసింది భారత్. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ముజఫరాబాద్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సాయుధ దళాలు దాడులు చేశాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ సీరియస్‌గా రియాక్ట్ అయింది. దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను ఒక్కరిని కూడా విడిచిపెట్టేది లేదని ప్రధాని మోదీ తీవ్రస్వరంతో హెచ్చరించారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా భారత సైన్యానికి చెందిన వివిధ రంగాలతో, అధికారులతో, దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన విభాగాలతో ప్రధాని, హోం, డిఫెన్స్ మంత్రులు విడతలు విడతలుగా చర్చలు జరుపుతూ వచ్చారు. ప్రతిపక్షాలు సహా ఈ విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా సరే.. తమ మద్దతు ఉంటుందని అండగా నిలిచాయి. ఈ నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత.. 9 ఉగ్రవాద స్థావరాలను తుడిచిపెట్టేస్తూ భారత్ వైమానిక దాడులు నిర్వహించింది.పహల్గామ్ దుర్ఘటన తాలూకు గాయాలు ఇంకా మానక ముందే, భారత్ తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన పోరాట పటిమను నిరూపించింది. అంతర్జాతీయ సమాజం నుంచి వస్తున్న సానుకూల స్పందనలు, సంపూర్ణ సహకారం లభిస్తుండటంతో, ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేసే వరకు భారత్ వెనకడుగు వేయదని స్పష్టమవుతోంది. ఇది కేవలం ప్రతీకార చర్య కాదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత ఆత్మగౌరవం నినదించిన సందర్భం! ఈ దాడులు ఎక్కడపడితే అక్కడ కాకుండా, పహల్గామ్ దాడికి సూత్రధారులుగా భావిస్తున్న 9 నిర్దిష్ట ఉగ్ర స్థావరాలపైనే జరిగాయి. మన గడ్డపై హింసను సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్న కీలక ఉగ్రవాద కేంద్రాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా సైన్యం ముందుకు కదిలింది. పాకిస్థాన్ సైనిక స్థావరాల జోలికి పోకుండా, కేవలం ఉగ్రవాద కార్యకలాపాలకు అడ్డాగా మారిన చోట్లనే మన బలగాలు ప్రహరించాయి. అత్యంత పక్కా ప్రణాళికతో, ప్రెసిషన్ స్ట్రైక్స్‌తో ఈ ఆపరేషన్ విజయవంతమైంది. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైన్యం తన సత్తాను మరోసారి నిరూపించింది. దేశ భద్రతకు భంగం వాటిల్లితే ఎక్కడైనా, ఎప్పుడైనా ప్రహరించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ చర్య ద్వారా చాటిచెప్పింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు ఇది స్పష్టమైన, గట్టి హెచ్చరిక. ఉగ్రవాద చర్యలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత్ తేల్చి చెప్పింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో భారత్ ఎప్పటికీ వెనకడుగు వేయదని ఆపరేషన్ సింధూర్ స్పష్టం చేసింది.

## జగిత్యాలలో కార్యక్రమాలకు మంత్రులు దూరం

**కరీంనగర్, మే 7, ( వెలుతురు)**
జగిత్యాల కాంగ్రెస్ అంటేనే జీవన్ రెడ్డి.. జీవన్ రెడ్డి అంటే కాంగ్రెస్ అనే చెరగని ముద్ర వేసుకున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత జీవన్ రెడ్డికి ఊహించని పరిణామాలు ఎదురవుతున్నాయి. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను హస్తం పార్టీలో చేర్చుకోవడాన్ని జీవన్ రెడ్డి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఆయనతో కలిసి పని చేయడానికి ససేమిరా అంటుండడంతో రెండు వర్గాలుగా విడిపోయింది జగిత్యాల కాంగ్రెస్. ప్రస్తుతం ఇద్దరి మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనేలా తయారైందట పరిస్థితి.జీవన్ రెడ్డి సీనియర్ నేత కావడంతో ఆయనతో సన్నిహితంగా ఉన్న వాళ్లంతా..ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి దూరంగా ఉంటున్నారు. అందుకే జీవన్ రెడ్డిని కాదని కొంతమంది పార్టీ శ్రేణులు..సంజయ్ కుమార్ తో సఖ్యతగా మెదలడం లేదనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవైనా ప్రారంభించాలన్నా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలన్నా జగిత్యాలకు అమాత్యులు ఆమడ దూరం ఉంటున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే పొరుగు నియోజకవర్గమైన ధర్మపురి ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా అధ్యక్షుడైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సైతం జీవన్ రెడ్డి మాట జవ దాటరు. అందుకే జీవన్ రెడ్డి పట్ల విధేయతను ప్రదర్శించే క్రమంలో లక్ష్మణ్ కుమార్..ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలుపుకొని వెళ్లేందుకు సంకోచిస్తుంటారట. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం జీవన్ రెడ్డిని కాదని నియోజకవర్గంలో అడుగు పెట్టే పరిస్థితి లేదట. ధర్మపురి నియోజకవర్గంలో జరిగే ఏదో ఒక అభివృద్ధి పనులకు మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరవగా..వారంతా జగిత్యాలను టచ్ చేయకుండానే వెళ్లిపోతున్నారట. సంజయ్ కుమార్ ను ఒంటరిని చేయడానికే జీవన్ రెడ్డి మంత్రులను అడుగు పెట్టకుండా చేస్తున్నారనే టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో సాగుతోంది.సీఎం రేవంత్ రెడ్డి మనిషిగానే ఎమ్మెల్యే సంజయ్ కి ముద్ర పడింది. సంజయ్ సైతం నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం నేరుగా సీఎంనే సంప్రదించి నిధులను మంజూరు చేయించుకుంటున్నారట. దీంతో కాంగ్రెస్ కండువా కప్పుకున్న సంజయ్ ని పార్టీ నాయకత్వం అక్కున చేర్చుకున్నట్లా లేనట్లా అనే చర్చ జగిత్యాల రాజకీయవర్గాల్లో జరుగుతోంది. ఇద్దరి మధ్య రాజీ కుదర్చడానికి ఎవరూ సాహసించకలేకపోతున్నారట. దీంతో ఇద్దరి మధ్య అంతర్గత విభేధాలు కాస్తా రచ్చకెక్కుతున్నాయి.ఇద్దరు నేతల వ్యవహారంతో స్వపక్షంలో విపక్షంలో మారింది పరిస్థితి. ఒకే జెండా కింద రాజకీయాలు సాగిస్తున్న జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్..వీరిద్దరి చేతులు కలిసేంత వరకు జగిత్యాలలో మంత్రులు అడుగు పెట్టరనే చర్చ రాజకీయవర్గాల్లో సాగుతోంది. ఇలా వీరిద్దరు ఎంతకాలమని కలవని రైలు పట్టాల్లా ఉంటారో చూడాలంటూ జిల్లాలో ఉన్న కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు. పార్టీ కోసమైనా ఇద్దరూ కలుస్తారా.. లేక ఎప్పటికీ డిష్యూం డిష్యూం అనుకుంటూనే ఉంటారా అనేది చూడాలి.

## పాక్ రేంజర్ల కాల్పుల్లో పదిమంది పౌరుల మృతి

● ఆర్మీ సెలవులను రద్దు చేసిన రక్షణశాఖ

**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**
పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిపై భారత బలగాలు దీటుగా స్పందించాయి. 'ఆపరేషన్ సిందూర్' పేరిట తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడ్డారు. ఈ దాడి తర్వాత కూడా పాక్ రేంజర్లు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతున్నారు. బుధవారం కూడా పాక్ రేంజర్లు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 15 మంది భారత పౌరులు మృతి చెందగా.. 43 మంది గాయపడినట్లు భారత ఆర్మీ వెల్లడించింది. పూంఛ్, తంగ్ధర్ సెక్టార్లలో గత రాత్రి నుంచి పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ బలగాల కాల్పులకు పాల్పడుతోంది. ఈ తరుణంలో కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవులో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది ప్రాణాలు తీశారు. అప్పటినుంచే పాకిస్థాన్‌పై అన్నివైపులా భారత్ ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించింది. ఇప్పుడు ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడి చేయడంతో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పారంటూ కేంద్ర ప్రభుత్వాన్ని, భద్రతా బలగాలను ప్రశంసిస్తున్నారు.

## శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

● మరోమారు విచారణకు ఆదేశాలు



**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**
ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా పక్కన పెట్టింది. 3 నెలల్లో మరోసారి విచారణ జరపాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా మరోసారి విచారణ చేపట్టాలని స్పష్టం చేసింది. 2022లో హైకోర్టు శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేసిన విషయం తెలిసిందే. ఆ డిశ్చార్జ్ పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయాన్ని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నిందితులకు మంగళవారం హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితులైన గాలి జనార్దనరెడ్డితో పాటు–బి.వి.శ్రీనివాసరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని పేర్కొన్నారు. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. వేర్వేరు సెక్షన్ల కింద వేర్వేరుగా ఏడేళ్లు శిక్షలు పడినప్పటికీ ఏకకాలంలో అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ఇప్పటికే జైలులో అనుభవించిన శిక్షను మినహాయింపునిచ్చారు.

# దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

- ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం
- విమానాలను రద్దు చేసిన పలు విమానయాన సంస్థలు




**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**
పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమాన సర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పుర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.ఎయిర్‌ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమనాలు కూడా రద్దయ్యాయి.

# ఉగ్రస్థావరాలను గుర్తించడంలో కీలక భూమిక

- తెరవెనక పనిచేసిన ఎన్‌టిఆర్‌ఓ సంస్థ
- అది ఇచ్చిన ఖచ్చిత సమాచారంతోనే దాడులు




**న్యూఢిల్లీ,మే7 ( వెలుతురు):**
పహల్గామ్‌కు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకున్న వేళ లక్ష్యాన్ని ఖచ్చితంగా గుర్తించడంలో కీలక పాత్ర ఎవరన్నది చర్చ సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక ఉన్న ఏజెన్సీ ఏంటి? అనే విషయాలపై చర్చ సాగుతోంది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఆర్మీ నేలమట్టం చేసింది. దాడిలో సుమారు 30 మంది ఉగ్రవాదులను మట్టు బెట్టింది. బుధవారం తెల్లవారుజామున భారత సాయుధ దళాలు బహవల్‌పూర్‌లోని జైష్-ఎ- మొహమ్మద్ బలమైన స్థావరం, మురిడ్కేలోని లష్కరే-ఎ-తోయిబా స్థావరంతో సహా తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు నిర్వహించాయి. అయితే, పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు దాక్కున్న ప్రదేశాలను భారతదేశం ఎలా ట్రాక్ చేసిందన్న ప్రశ్న ఉదయిస్తోంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లో దాక్కున్న ఉగ్రవాదులను జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థ ఎన్‌టిఆర్‌ఓ గుర్తించింది. వారి స్థానాల గురించి నిఘా సమాచారాన్ని అందించింది. భారత దాడుల్లో అనేక మంది అగ్ర ఉగ్రవాద కమాండర్లు మరణించి ఉండవచ్చని భారత సైన్యం అంచనా వేస్తోంది.ఎన్‌టిఆర్‌వో అనేది 2004లో స్థాపించబడిన భారతదేశ సాంకేతిక నిఘా సంస్థ. ఇది జాతీయ భద్రతా సలహాదారు, ప్రధాన మంత్రి కార్యాలయం కింద పనిచేస్తుంది. అధునాతన సాంకేతిక నిఘాను సేకరించడం, భారతదేశ జాతీయ భద్రతను కాపాడటంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఉగ్రవాదం, సైబర్ బెదిరింపులు, సరిహద్దు ముప్పులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కిక్ష అత్యాధునిక సాంకేతికత పరికరాలను ఉపయోగించడం వలన ఉగ్రవాదులను ట్రాక్ చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

# ఉద్రిక్తతల మధ్య కర్తార్‌పూర్ కారిడార్ మూసివేత

**చండీగఢ్,మే7( వెలుతురు):**
పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌జిల్లాలో డేరాబాబా నానక్ వద్ద ఉన్న కర్తార్‌పూర్ కారిడార్‌ను బుధవారం మూసివేసినట్లు- సీనియర్ అధికారి తెలిపారు. పంజాబ్‌లో గురుదాస్‌పూర్ జిల్లాలోని డేరాబాబా నానక్ మందిరాన్ని, పాకిస్తాన్‌లోని దర్బార్ సాహిబ్ గురుద్వారాలను కర్తార్‌పూర్ కారిడార్ కలుపుతుంది. ఈ కారిడార్‌ను నిలిపివేశామని, దర్బార్ సాహిబ్ గురుద్వారాను సందర్శించేందుకు యాత్రికులను అనుమతించరని అన్నారు. పాకిస్తాన్‌లోని గురుద్వారాలో ప్రార్థనలు చేసేందుకు బుధవారం ఉదయం పలవురు యాత్రికులు కర్తార్‌పూర్ కారిడార్ చేరుకున్నారు. యాత్రికులందరినీ తిరిగి రావాల్సిందిగా ఆదేశించినట్లు- వెల్లడించారు. గురునానక్ దేవ్ 550వ జయంతి సందర్భంగా 2019, నవంబర్ 9న కర్తార్‌పూర్ కారిడార్‌ను ప్రారంభించారు. గురునానక్ అంతిమ విశ్రాంతి స్థలమైన గురుద్వారాకు అన్ని మతాలకు చెందిన భారతీయ యాత్రికులు ఏడాది పొడవునా వీసా లేకుండా ప్రయాణించేందుకు అనుమతి ఉంది. భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. రోజుకు 5,000 మంది యాత్రికులు గురుద్వారాను సందర్శించవచ్చు.

# భారత్ మాతాకీ జై.. మేమంతా మీ వెంటే

- సైన్యానికి బాసటగా నిలిచిన చిత్రరంగం
- సింధూరం తిలకమే కాదు.. అచంచల సంకల్పానికి చిహ్నం
- ఆలోచింప చేస్తున్న మోహన్ లాల్ పోస్ట్




**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**
పహల్గాం ఉగ్ర దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఈ దాడులు చేసినట్లు- కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియా అంతా భారత సైన్యానికి జేజేలు పలుకుతోంది. 'భారత్ మాతా కీ జై', 'మేమంతా మీ వెంటే' అంటూ నెటిజన్‌లు, ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మేం సిందూరాన్ని సంప్రదాయ తిలకంగా మాత్రమే కాదు.. మా అచంచలమైన సంకల్పానికి చిహ్నంగా కూడా ఉపయోగిస్తాం. మాకు ఎన్ని సవాళ్లు ఎదురైనా.. నిర్భయంగా, గతం కంటే బలంగా వస్తాం. భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, బీఎస్ఎఫ్‌లోని ప్రతీ ధైర్యవంతుడికి వందనాలు. మీ అందరి ధైర్యం మా గర్వాన్ని మరింత పెంచుతుంది. మిమ్మల్ని చూసి దేశమంతా గర్విస్తోంది. జైహింద్ అని మోహన్‌లాల్ పోస్ట్ పెట్టారు. 'ఆపరేషన్ సిందూర్'పై సినీ ప్రముఖులు కూడా స్పందించారు. ఉగ్రదాకి తగిన న్యాయం జరిగింది. మేరా భారత్ మహాన్. సైనికులకు సెల్యూట్ అని మహేశ్‌బాబు పేర్కొన్నారు. మన ఆర్మీ క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా. జైహింద్ అంటూ ఎన్టీఆర్ పోస్ట్ చేశారు. రియల్ హీరోలకు సెల్యూట్. దేశం కోసం ఇండియన్ ఆర్మీ ఏం చేయగలదో 'ఆపరేషన్ సిందూర్'తో మరోసారి రుజువైంది. దేశం గర్వపడేలా చేశారు. జైహింద్ అని నటుడు మమ్ముట్టి తెలిపారు. సాయుధ దళాలు ఒక్క-టైన వేళ.. గర్వంగా ఉంది. భారత ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక సైనిక చర్యను అభినందిస్తున్నానని కమల్ హాసన్ అన్నారు. జైహింద్.. ఆపరేషన్ సిందూర్ అంటూ నాని పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి సమాధానం 'ఆపరేషన్ సిందూర్'. జైహింద్ అని కల్యాణ్‌రామ్ లన్నారు. ఇదీ భారతసైన్యం.. జైహింద్ అని శివ కార్తికేయన్ ప్రకటించారు. 'ఆపరేషన్ సిందూర్' కలిసి నిలబడదామంటూ ప్రముఖుల పోస్ట్‌లు.. పెట్టారు.

# టెన్త్, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నగదు బహుమతులు



**అమరావతి,మే7( వెలుతురు):**
ఏపీలో ఇటీవల విడుదలైన పది, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నగదు బహుమతులు అందించి ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిన మేరకు వారికి ప్రోత్సాహకాలను అందించింది. సాంఘిక సంక్షేమ గురుకులాలు, వసతిగృహాలు, గిరిజన సంక్షేమ గురుకులాలు, గిరిజన సంక్షేమ వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలల నుంచి ఆయా విభాగాల వారీగా రాష్ట్రస్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.20 వేలు, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15 వేలు, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10 వేల చొప్పున ఇచ్చారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత శాఖల మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, గుమ్మిడి సంధ్యారాణి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సాంఘిక, గిరిజన సంక్షేమ పాఠశాలల్ని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతిభ ఎవరి సొంతమూ కాదన్న ఆయన.. కష్టపడితే ఎవరైనా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో -టె-న్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గిరిజనశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో కలిసి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ప్రభుత్వం సిలబస్ తగ్గించి గుణాత్మక విద్యను అందించాలని సంకల్పించిందని డోలా అన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల్ని మరమ్మతులు చేసేందుకు, ఆధునీకరించేందుకు సీఎం చంద్రబాబు రూ.143 కోట్లు- మంజూరు చేశారని తెలిపారు. ఐఐటీ-, నీట్ వంటి పోటీ-పరీక్షలకు శిక్షణ ఇచ్చే ఎక్సలెన్సీ కేంద్రాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10కి పెంచుతామని తెలిపారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో శత శాతం వచ్చేందుకు అధికారులు కృషి చేయాలని.. అక్టోబరు నుంచి కాకుండా జులై, ఆగస్టు నుంచే ట్యూటర్లను పెడతామని చెప్పారు. విద్యార్థులకు త్వరలో కాస్మోటిక్స్ కిట్స్ ఇవ్వబోతున్నామని, వంట సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వబోతున్నామని చెప్పారు. నూతన విద్యా సంవత్సరం నుంచి హాస్టళ్లకు, పాఠశాలలకు ప్రభుత్వం నాణ్యమైన బియ్యం ఇవ్వబోతోందన్నారు. అనంతరం మహిళా, శిశుసంక్షేమ, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ.. సాంఘిక, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మారుమూల ప్రాంతాల్లో గురుకులాలను ఎన్టీఆర్ ప్రవేశపెడితే.. వాటిని చంద్రబాబు పూర్తిగా ఆధునీకరించారన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## ప్రభావం చూపని ఆపరేషన్ సిందూర్




**ముంబయి,మే7( వెలుతురు):**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఓ వైపు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట నిర్వహించిన దాడులు మన మార్కెట్లపై పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. భారత్ కేవలం ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో పాక్ ఈ సమస్యను మరింత జఠిలం చేయక పోవచ్చన్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, డాలర్ బలహీనడడం అమెరికా, చైనాలో వృద్ధి నెమ్మదించడం, క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వంటివి మన మార్కెట్లకు పాజిటివ్ అంశాలుగా మారాయి. ఈ కారణంగానే భారత్- పాక్ ఉద్రిక్తతలు పెద్దగా ప్రభావం చూపలేదు. ఆరంభంలో ఓ నష్టాలు చవిచూసినప్పటికీ.. తర్వాత స్వల్ప శ్రేణిలో కదలాడిన చివరికి లాభాల్లో ముగిశాయి.పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులకు పాల్పడిందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 79,948.80 పాయింట్ల వద్దనష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,844.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 105.71 పాయింట్ల నష్టంతో 80,746.78 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 34 పాయింట్ల లాభంతో 24,414.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 41 పైసలు క్షీణించి 84.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఐటీ-సీ, రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,383 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మరోవైపు మన భద్రతా బలగాలు చేపట్టిన దాడుల కారణంగా పాక్ స్టాక్ మార్కెట్ కుదేలైంది. పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ ఇండెక్స్ కరాచీ- 100 ఆరంభంలో దాదాపు 6 శాతం నష్టంతో 6,272 పాయింట్లు- పతనమైంది. తర్వాత కోలుకుంది. మన మార్కెట్లు- ముగిసే సమయానికి 3470 పాయింట్ల నష్టంతో (3.09 శాతం) 110,063 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం భారత్ నుంచి ఎప్పుడైనా ప్రతిఘటన ఎదురు కావొచ్చన్న అంచనాలతో ఇప్పటికే ఆ సూచీ దాదాపు 3.7 శాతం మేర నష్టపోయింది. తాజా దాడితో మరో మాస్టర్ స్ట్రోక్ తగిలింది.



## ఆపరేషన్ సింధూర్ పై లోకేశ్ హర్షం

● ఎక్స్‌లో వీడియో షేర్ చేసిన మంత్రి



**అమరావతి,మే7( వెలుతురు):**
పాక్‌లో ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ అని పేర్కొంటూ ఓ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు-, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దృశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను ఆయన పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్ 'భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేందుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దృఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రత పట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈ భూమిపై ఏ శక్తీ మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు.

## ఓ వైపు ఆపరేషన్ సింధూర్

● మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్



**న్యూఢిల్లీ,మే7( వెలుతురు):**
పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తాము దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్‌ఎస్ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునినిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.

## పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి

● ఆపరేషన్ సిందూర్‌పై రష్యా స్పందన




**మాస్కో,మే7( వెలుతురు):**
ఉగ్రమూకలపై భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై రష్యా స్పందించింది. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించిన రష్యా భారత్, పాకిస్థాన్ చర్చలతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. సిమ్లా ఒప్పందం, లాహూర్ డిక్లరేషన్ ఆధారంగా ఇరు దేశాలు సమస్యను పరిష్కరించుకోవాలని కోరింది. 21వ శతాబ్దంలో రక్తం చిందించడం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడింది. పాకిస్తాన్‌లోని బహవల్‌పూర్‌లోని సుభాన్ అల్లా మసీదుపై భారతదేశం జరిపిన దాడిలో తన కుటుంబంలోని 10 మంది సభ్యులు నలుగురు సన్నిహితులు మరణించారని పాకిస్తాన్‌లో నివసిస్తున్న మౌలానా మసూద్ అజార్ ప్రకటించాడు. అతను నాయకత్వం వహిస్తున్న ఉగ్రవాద సంస్థ - జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం) బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, మృతుల్లో అతని అక్క, ఆమె భర్త, అతని మేనల్లుడు, అతని భార్య, ఒక మేనకోడలు ఇంకా అతని కుటుంబంలోని ఐదుగురు పిల్లలు ఉన్నారని పేర్కొంది. ఈ దాడిలో అజార్ సన్నిహితులు ముగ్గురు, వారిలో ఒకరి తల్లి మరణించారని కూడా ఆ బృందం తెలిపింది. ఇలా ఉండగా, ఫిబ్రవరి 2019లో జెఎం భారత్ లో ఆత్మాహుతి బాంబు దాడి చేసింది. ఇది భారత పాలిత కాశ్మీర్‌లో 40 మంది సైనికులను పొట్టనపెట్టుకుంది. ఇక తాజాగా పహల్గాం దాడి తర్వాత భారత్ యుద్ధం చేసి ఉగ్రమూకను అంతం చేయాలని కంకణం కట్టు-కుని ముందుకు సాగుతోంది.

# పాక్ ఉగ్రస్థావరాల విధ్వంసం

● ఆపరేషన్ సిందూర్ గర్వకారణం

● హోంమంత్రి అనిత హర్షం



**విశాఖపట్నం,మే7( వెలుతురు):**
భారత సైన్యం పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంపై హోంమంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం విశాఖ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ భారత దేశ గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని ప్రపంచ పటముపై మరోసారి నిలిపిందని కొనియాడారు. పహల్గామ్ దాడికి భారతదేశం సాహసోపేతంగా తగిన ప్రతీకారం తీర్చుకుందన్నారు. ఉగ్రవాదానికి శాశ్వతంగా ముగింపు వచ్చే వరకు భారతదేశం తన ఆపరేషన్‌లను కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు. పాకిస్తాన్ ఇకనైనా చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం నిలిపివేయాలని, దేశ రక్షణలో ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చూపుతున్న కట్టు-దిట్టమైన విధానం అభినందనీయమని వంగలపూడి అనిత అన్నారు. కాగా ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నంలో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. మహాత్మగాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. భారత సైన్యానికి జాతీయ జెండాలతో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఏ సమయంలోనైనా యుద్ధం వచ్చే అవకాశం ఉందన్నారు. శాంతియుత దేశమైన భారతదేశంలో దుశ్చర్యలకు పాల్పడుతున్న వారికి సరైన గుణపాఠం చెప్పాలన్నారు. భారత సైన్యానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. పహల్గామ్‌లో మతం ఆధారంగా 26 మంది పౌరులను చంపడానికి ఉగ్రవాదులు చేసిన దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పీవోకేలోని 9 ఉగ్రవాద శిబిరాలపై వారి పౌరులకు హాని కలిగించకుండా ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా పూర్తి చేసినందుకు భారత సైన్యాన్ని అభినందిస్తున్నామని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మెన్ ఏపీ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంక దినకర్ అన్నారు. శాంతి కోసం ఉగ్రవాదులను నిర్మూలించడానికి మన సైన్యం ప్రయత్నాలకు నైతికంగా మద్దతు ఇవ్వడానికి మనం అందరం ముందుండాలని పిలుపిచ్చారు. భారతమాతా కీ జై ... జై హింద్... అంటూ ఆయన ట్వీట్ చేశారు.

# తీరప్రాంత రైతులకు ఆదాయ వనరు

● సముద్ర నాచు పెంచేలా ప్రణాళికలు

● అధికారులతో కలెక్టర్ సమీక్ష



**అమలాపురం,మే7( వెలుతురు):**
తీర ప్రాంత రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పర్యావరణ అనుకూలమైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు జిల్లాలో సముద్రపు నాచు సాగును అంటే సి వీడ్ ఫామింగ్ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు నిపుణులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ప్రాజెక్టును అమలు చేయడానికి ముందడుగులు వేస్తున్నారు.సముద్రపు నాచు సాగు పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించి బుధవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తమిళనాడు మండపం లోని సిఎస్ఐఆర్, సిఎస్ఎం సిఆర్ఐలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న సముద్రపు నాచు జాతులలో అనుభవమున్న డాక్టర్ సతీష్, జిల్లా మత్స్యశాఖ, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ ఇతర నిపుణులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సముద్రపు నాచు పెంపకంతో రైతులకు సమాచాలకు పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా జిల్లాలో సముద్రపు నాచు పెంపకానికి శ్రీకారం చుడుతూ సముద్ర తీరం వెంబడి అనువైన ప్రాంతాలను ఎంపిక చేయడానికి అధ్యయన పర్యటనలు నిర్వహిస్తున్నట్లు- కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు.ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించడం ముఖ్యమైన అంశమన్నారు. సముద్రపు జలాలలో సంబంధిత సాగును చేపట్టాలా లేదా తీర ప్రాంతాలలో కత్రిమంగా ఉప్పునీటి చెరువులను ఏర్పాటు- చేసి సాగు చేసే అంశంపై నిపుణుల క్షేత్రస్థాయిలో పర్యటించి అనువైన ప్రదేశాలను గుర్తిస్తారని కలెక్టర్ తెలిపారు.సమావేశం అనంతరం కాట్రేనికోన మండలంలోని కొత్తపాలెం, పల్లం, నీళ్లరేవు, చిరయానం, గచ్చకాయలపొర, ఉప్పలగుప్తం మండలంలోని ఎన్ కొత్తపల్లి, ఎస్ యానాం, వాసాల తిప్ప, మామిడికుదురు మండలంలోని గోగన్నమఠం కరవాక గొల్లపాలెం తూర్పు పాలెం, సఖినేటిపల్లి మండలంలోని చింతల మోరి, కేశవదాసు పాలెం అంతర్వేది, గొంది ఎన్ రామేశ్వరం కొమరగిరిపట్నం ఓడరేవు రెబ్బనపల్లి తదితర గ్రామాలలో సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు డాక్టర్ సతీష్ నేతృత్వంలోని నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు మే 7 నుంచి 8 వరకు స్థల పరిశీలన చేపట్టడానికి బయలుదేరారు . మే 8 గురువారం రోజున క్షేత్రస్థాయి పర్యటన పూర్తి చేసుకొని జిల్లా కలెక్టర్కు పూర్తి అధ్యయన నివేదికను సమర్పించనున్నారు. ప్రధానంగా సాగు చేయనున్న సముద్రపు నాచు జాతులు కప్ప ఫైకస్ అల్వారెజీ : దీనిద్వారా కేరాజినన్ అనే పదార్థాన్ని పొందుతారు. ఇది ఆహార పదార్థాలు, ఔషధాలు, సౌందర్య సాధనాలలో స్థిరపదచే పదార్థంగా ఉపయోగిస్తారు.గ్రాసిలేరియా ఎడ్యులిస్ : దీని ద్వారా ఆగర్ అనే పదార్థాన్ని తయారుచేస్తారు. ఇది మైక్రో బయాలజీ లాభాలు, ఆహార పరిశ్రమ, ఔషధాల తయారీలో విస్తతంగా ఉపయోగిస్తారు. అంతేకాకుండా రెండు జాతులు కూడా పంటల సాగులలో రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పంటల వద్ధిని పెంచే సహజ ఉత్పత్తులైన జీవ వద్ధి ఉద్దీపకాలుగా కూడా ఉపయోగిస్తారు. ఆదాయం, పర్యావరణ ప్రయోజనాలుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సముద్రపు నాచు సాగు తీర ప్రాంత ప్రజలకు స్థిరమైన ఆదాయం కల్పిస్తుందన్నారు. దీంతోపాటు- కార్బన్ శోషణ చేయడం ద్వారా సముద్ర జీవవైవిధ్యం పెంపు, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, నిధుల సమకూర్పుఅనువైన ప్రదేశాలను ఎంపిక చేసిన తర్వాత డిఆర్‌డిఎ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సముద్ర తీర ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, సాంప్రదాయ మత్స్యకారులు, యువకులలో ఔత్సాహికులను గుర్తించి వారికి సముద్రపు నాచు సాగులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు గ్రీన్ - ల్గ÷కె-మేట్ ఫండ్ మరియు నాబార్డ్ నిధులు సమకూర్చనున్నాయన్నారు. ఈ రెండు సంస్థలు పర్యావరణ అనుకూల గ్రామీణ జీవనోపాధి ప్రోత్సాహక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వనున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రత్యేకతసమద్ధమైన సముద్ర జలాలు, అనుకూలమైన తరంగ ప్రవాహాలు, పుష్కలమైన పోషకాలు కలిగిన కోనసీమ తీర ప్రాంతం సముద్రపు నాచు సాగుకు అనుకూలమైనదని, పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అయితే ఇతర మండలాల్లోకి విస్తరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. మెరైన్ రీసెర్చ్ సంస్థలు, ఫిషరీస్ విశ్వవిద్యాలయాల తో కలిసి శాస్త్రీయ మార్గదర్శకాలను పాటిస్తూ ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు కృషి చేస్తున్నా మని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ బ్లూ ఎకానమీ, ఎపి ప్రభుత్వ సుస్థిరమైన గ్రామీణ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉండేవిధంగా రూపుదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు. అమలాపురం కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో సిఎస్ఐఆర్ మండపం శాస్త్రవేత్త డాక్టర్ ఎల్.సతీష్, అమలాపురం ఆర్‌డిఒ కె.మాధవి, జిల్లా ఫిషరీస్ అధికారి పివి.శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ పీడీ నాగేశ్వరరావు, కాకినాడ మత్స్యశాఖ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవి.ప్రసాద్ రావు, నాబార్డ్ జిల్లా మేనే జర్ స్వామి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, గ్రీన్ -ల్గ÷కె-మేట్ ఫండ్ ప్రతినిధి శ్రీహర్ష, శాస్త్రవేత్తలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

● గ్రామ స్థాయిలో బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి


● పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం



**అమరావతి,మే7( వెలుతురు):**
మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు- నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని.. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు- పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు-లో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. ఈరోజు వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ- అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు- నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు- పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు-లో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీ-లు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు' అని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు- కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం.. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ ముగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు- మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.

## నకిలీ కరెన్సీ ముఠా అరెస్ట్

**కరీంనగర్,మే7( వెలుతురు):**
నకిలీ కరెన్సీతో ప్రజలను దోచుకుంటు-న్న ముఠాను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఐదుగురు ముఠా సభ్యులను వెల్గటూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్ల రంగు పేపర్ ని రసాయనంలో పెట్టి అచ్చు ఒరిజినల్ నోట్లగా మార్చేసి ప్రజలకు అంటగడుతున్నారు. నిందితులు ఊర్లలోకి వెళ్లి.. అమాయకుల దగ్గరి నుంచి అసలు నోట్లు- తీసుకుని నకిలీ నోట్లు ఇస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే అసలు నోట్లు- రూ.7 లక్షల విలువ చేసే నోట్లు తీసుకుని.. నకిలీ 32 లక్షల రూపాయల నోట్లు- ఇస్తూ మోసం చేస్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నారు. కోటిలింగాల వద్ద నోట్లు మార్చుకోనుచుండగా పోలీసులు వీరిని అరెస్ట్ చేశారు. వీరి దగ్గరి నుంచి ఒక కారు, బైక్, ఐదు మొబైల్ ఫోన్లు, రూ.2,04000 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. 6 నలుపు రంగు నోట్లు-, ఐదు వందల నోటు-ను ముద్రించే బొమ్మ కరెన్సీని కూడా సీజ్ చేశారు. ఐదుగురిని అరెస్ట్ చేసి కోర్ట్ కు పంపించారు.



# బాలీవుడ్ నటుడు అమీర్‌తో అల్లు అర్జున్ భేటీ

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.



# ఓటీటీలోకి వచ్చేస్తున్న నితిన్ రాబిన్‌హుడ్

'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు- ఛానల్‌లో, ఇటు- ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైందీ సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్ఘీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది?అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది?అపాయంలోఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా?అనేది మిగతా కథ.




# వినోదాత్మక చిత్రం సింగిల్

## నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ





'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.



# రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర

## చిత్రం తీస్తామని వెల్లడించి మహా సీఎం

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠీ రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాథ ఆధారంగా సినిమా తీయనున్నట్లు- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నట్లు- సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటు-లో ఉంది.




# తెలుగు వెబ్ సీరిస్‌లోకి కోవై సరళ

లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్ లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సీరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సీరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు- ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించాడు. త్వరలో ఈ వెబ్ సీరిస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. మరి కోవై సరళ కామెడీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆమె ఈ వెబ్ సీరిస్ తో ఎలాంటి వినోదాన్ని పండిస్తుందో చూడాలి.



# ఈ విషయం చాలామందికి తెలియదు: మంచు విష్ణు

ప్రముఖ నటుడు మంచు విష్ణు తన కెరీర్ ఆరంభానికి ముందు జీవితంలోని ఓ ఆసక్తికరమైన కోణాన్ని అభిమానులతో పంచుకున్నారు. తాను నటుడిగా మారకముందు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడమే కాకుండా, అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో స్టంట్‌మ్యాన్‌గా కూడా పనిచేశానని ఆయన వెల్లడించారు. ఈ విషయాలు చాలా మందికి తెలియవని విష్ణు పేర్కొన్నారు. తాను తెలుగు స్టంట్ యూనియన్‌లో సభ్యుడిగా ఉన్నందుకు గర్వపడుతున్నానని కూడా ఆయన తెలిపారు. ప్రస్తుతం తాను ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తూ, నటిస్తున్న 'కన్నప్ప' సినిమాకు సంబంధించిన కీలక విషయాలను కూడా విష్ణు పంచుకున్నారు. ఈ చిత్రానికి షో రన్నర్‌గా వ్యవహరిస్తున్న తాను, ఇందులోని అనేక యాక్షన్ సన్నివేశాలను స్వయంగా డిజైన్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా, తాను రూపొందించిన యాక్షన్ ఘట్టాలకు అద్భుతంగా ప్రాణం పోసిన స్టంట్ మాస్టర్ కెచ్చాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. "హర హర మహాదేవ్" అంటూ తన ఆధ్యాత్మిక భావనను కూడా వ్యక్తం చేశారు. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుందని విష్ణు ప్రకటించారు. ఈ అద్భుతమైన దృశ్య కావ్యాన్ని థియేటర్లలో వీక్షించాలని ఆయన ప్రేక్షకులను కోరారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com